www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

మంగళవారం, 14 నవంబర్ 2023 పేజీలు : 11

## గుట్టను తవ్వేస్తున్నారు....



- కాల్వ శ్రీరాంపూర్ లో జోరుగా అక్రమ మట్టి దందా
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
- ట్రిప్పు మట్టికి 1000 నుండి 3,500 వరకు రేటు
- అడ్డుకునే వారికి 2000 నుండి 5000 వరకు ప్రలోభాలు
- అధికారుల కనుసన్నల్లో మట్టి మాఫియా యదేచ్ఛగా దందా

వివరాలు 2లో

# చొప్పదండి పట్టణానికి అందని ద్రాక్షలా పదవులు



- ఇప్పటి వరకు ఎవరు కూడా చొప్పదండి పట్టణం నుండి ఎమ్మెల్యేగా, ఎంపిగా, ఎమ్మెల్సీగా ఎవరూ ఎన్నిక కాలేదు
- ఒక్క గుర్రం లక్ష్మా రెడ్డి మాత్రం 1955 లో మేడారం నుంచి ఎమ్మెల్యేగా ఒక్కసారి గెలుపొందారు
- చొప్పదండి పట్టణం నుండి కనీసం నామినేషన్ వేసింది కూడా చాలా చాలా తక్కువ మందినే
- సర్పంచ్ , జడ్పీటీసీ , ఎంపీపీ , సింగిల్ విండో ఛైర్మన్ , ఎంపీటీసీ ,కౌన్సిలర్ పదవులే చాలూ అని ఇక్కడి నాయకులు అనుకుంటున్నారా అని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు
- చొప్పదండి పట్టణ, మండల వాసి అయితే ఇక్కడి సమస్యలను విన్నవించుకోవచ్చని ప్రజల అభిప్రాయము
- చొప్పదండిలో ఇప్పటికీ నియోజకవర్గ స్థాయి పెద్ద ప్రభుత్వ కార్యాలయాలు లేకపోవటానికి కారణం చొప్పదండి పట్టణ వాసి ఇప్పటికీ ఎమ్మెల్యేగా లేకపోవట మే అని ఇక్కడి వారు అనుకుంటున్నారు

2లో..

*కరీమనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని నియోజకవర్గ కేంద్రము , పెద్ద పట్టణము , మున్సిపాలిటీ అయిన చొప్పదండి పట్టణము నుండి ఇంతవరకు ఏ ఒక్కరూ చొప్పదండి ఎమ్మెల్యేగా మొదటి సాదారణ ఎన్నికలు అయిన 1952 నుండి ఇప్పటి వరకు ఎన్నిక కాలేదు.* నియోజకవర్గంలో నియోజకవర్గ కేంద్రము, నియోజక వర్గంలో పెద్ద పట్టణము, నియోజకవర్గం లో ఏకైక మున్సిపాలిటీ అయిన చొప్పదండి పట్టణం నుండి ఇంతవరకు ఏ ఒక్కరూ ఎమ్మెల్యే గా ఎన్నిక కాకపోవటము శోచనీయము. చొప్పదండి పట్టణం నుండే కాకుండా చొప్పదండి మండలం నుండి కూడా ఇంత వరకు ఎవరూ కూడా చొప్పదండి ఎమ్మెల్యే గా ఎన్నిక కాలేదు .మరి చొప్పదండి పట్టణం లో, మండలం లో నాయకులకు కోదవలేదు. అలాగే వ్యాపారా లకు , విద్య లో కూడా ఎంతో ముందుంది .మరి ఎందుకు చొప్పదండి పట్టణం , మండలం నుండి ఇంత వరకు ఎమ్మెల్యేగా , ఎంపి గా ఎమ్మెల్సీ గా కాకపోవటానికి మరి రాజకీయ చైతన్యం లేకపోవటం కారణమా అని ఇక్కడి ప్రజలు అభిప్రాయ పడుతున్నారు . మరి చొప్పదండి నియోజకవర్గం లో నియోజకవర్గ కేంద్రము , పెద్ద పట్టణం ,మున్సిపాలిటీ అయిన చొప్పదండి లో పదమూడు వేల వోటర్లు వున్నారు .

**చొప్పదండి పట్టణం నుండి ఒకసారి మేడారం ఎమ్మెల్యేగా గుర్రం లక్ష్మ రెడ్డి ఎన్నిక..**

ఒక్క 1955 లో మాత్రం చొప్పదండి పట్టణానికి చెందిన గుర్రం లక్ష్మా రెడ్డి మాత్రం చొప్పదండి ఎమ్మెల్యే గా కాకుండా మేడారం శాసనసభ్యునిగా పీడీఫ్ పార్టీ తరపున ఎన్నికయ్యారు. తర్వాత చొప్పదండి పట్టణం నుండి, చొప్పదండి మండలం నుండి ఎవరూ కూడా ఎమ్మెల్యే గా ఎన్నిక కాలేదు.

**ఆయా పార్టీల తరపున ఎమ్మెల్యే గా నామినేషన్ వేసిన వారు ..**

చొప్పదండి పట్టణం , మండలం నుండి చొప్పదండి ఎమ్మెల్యేగా ఎవరూ ఎన్నిక కాకపోగా, కనీసం ఎమ్మెల్యే అభ్యర్థి గా ఆయా పార్టీల తరపున పోటీలో నిలబడ్డ వారు కూడా అతి తక్కువ అని చెప్పవచ్చు. 2009 లో చొప్పదండి శాసన సభ నియోజకవర్గం జనరల్ నుండి ఎస్సీ రిజర్వేడ్ సీటుగా మారిన తర్వాత 2009 %శ్రీ.శీ% జరిగిన సాదారణ ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ తరపున మొదట చొప్పదండి పట్టణానికి చెందిన అప్పటి చొప్పదండి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అయిన గుండేటి లావణ్య కు కేటాయించారు.

- చొప్పదండి/ కరీంనగర్ (అక్షరం న్యూస్ )

## నాడు ప్రత్యర్థులు.. నేడు మిత్రులు



- ఎంపీ రవిచంద్ర చాణక్యం, రాజనీతి బద్ధశత్రువులుగా ఉన్న వెంకటేశ్వరరావు, కృష్ణలను ఏకం చేసింది
- సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా గెలుపుకు కృషిచేస్తానంటున్న తోడల్లుడు ఎడవల్లి
- కృష్ణ-సుశీల దంపతులు వెంకటేశ్వరరావు-పద్మావతిలకు ఆత్మీయ సమ్మేళనం

2లో..

## దివ్యాంగుల సంక్షేమంలో దేశానికి ఆదర్శం తెలంగాణ

- దివ్యాంగులకు కొండంత అండ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్
- సీఎం కేసీఆర్ రుణం తీర్చుకోవాలి
- కారు గుర్తుకు ఓటు వేద్దాం ముచ్చటగా మూడోసారి కెసిఆర్ ని సీఎం చేద్దాం
- రామగుండం శాసనసభ్యులు బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/అక్షరం న్యూస్:** దివ్యాంగుల సంక్షేమలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తోంది.దివ్యాంగులకు అండగా నేనున్నా నని భరోసా మన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కల్పిస్తున్నారు.దివ్యాంగులకు అన్నివిధాలుగా అపన్న హస్తం అందిస్తూ కొండంత అండగా సీఎం కేసీఆర్ నిలుస్తున్నారని ఎన్నికల్లో కెసిఆర్ బుణంతీర్చుకునేలా కారు గుర్తుకు ఓటు వేసి రామగుండంలో బీ.ఆర్.ఎస్ పార్టిని గెలిపించాలని రామగుండం ఎమ్మెల్యేబీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. సోమవారం మార్కండేయ కాలనీ లోని లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం లో రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్

మిగతా2 లో..

# చొప్పదండి పట్టణానికి అందని ద్రాక్షలా పదవులు

(మొదటి పేజీ తరువాయి)

కానీ వారు ఎమ్మెల్యే గా పోటీ చేయటానికి అనాసక్తి ప్రదర్శించటంతో, గంగా దర మండలం బూరగుపెల్లి గ్రామానికి చండిన ప్రైవేట్ పాఠశాల నిర్వాహకుడు, ఇప్పటి చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ ని కాదని చొప్పదండి మండలం కాట్నపెల్లి గ్రామానికి చెందిన లింగంపెల్లి కిషన్ కి ప్రజారాజ్యం పార్టీ టికెట్ కేటాయించారు. ఆ ఎన్నికల్లో సినీ హీరో చిరంజీవికి వున్న మాస్ ఫాలోయింగ్ వలన , యువతలో చిరంజీవికి, పవన్ కళ్యాణ్ కి వున్న క్రేజ్ వలన లింగంపెల్లి కిషన్ కి 2009 ఎన్నికల్లో 17528 వోట్లు వచ్చాయి .

**ఇండిపెండెంట్ గా నామినేషన్ వేసిన వారు ..**

చొప్పదండి పట్టణం నుంచి చొప్పదండి ఎమ్మెల్యేగా ఇండిపెండెంట్ అభ్యర్థి గా కూడా ఇప్పటి వరకు అతి తక్కువ మంది నామినేషన్ వేసినారు. వీరిలో చొప్పదండి పట్టణం కి చెందిన గుర్రం రాజేశ్వర్ రెడ్డి అత్యాదిక సార్లు ఇండిపెండెంట్ గా నామినేషన్ వేసినారు. 1978. 1983,1985,1989,1984 లో గుర్రం రాజేశ్వర్ రెడ్డి ఇనిపెండెంట్ గా నామినేషన్ వేసినారు. ఈయన పలు మార్లు కరీంనగర్ ఎంపి గా కూడా ఇండిపెండెంట్ గా కూడా పోటీ చేశారు . ఈయనను అప్పట్లో ఎన్నికల్లో ఈయన గుర్తు అయిన రెండాకుల పేరు మీద రెండాకుల రాజేశ్వర్ రెడ్డి అని కూడా అనే వారు . 1978,1983 లో చొప్పదండి పట్టణానికి చెందిన గొల్లపెల్లి వెంకటయ్య ఇండిపెండెంట్ గా నామినేషన్ వేసినారు . 2004 లో చొప్పదండి పట్టణము నుంచి తెలంగాణా రాష్ట్ర సమితి నుంచి కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి నామినేషన్ వేసినారు. అయితే తనకి టీఆర్ఎస్ టికెట్ రాకపోవటం తో , ఇండిపెండెంట్ గా పోటీ చేయాలనుకున్న తరుణంలో అప్పటి కాంగ్రెస్ , ప్రతిపక్ష నాయకుడు అయిన వైసఎస్ రాజశేకర్ రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ లో చేరి నామినేషన్ ని ఉపసంహరించుకున్నారు .

**ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గ్రామాల నుంచి ఎన్నికాయిన ప్రస్తుత ఎమ్మెల్యే లు ..**

ఉమ్మడి కరీమనగర్ జిల్లాలో ముఖ్యమైన రాజకీయ నాయకులను తీసుకుంటే ఎక్కువ మంది నాయకులు గ్రామాల నుంచి వచ్చిన వారే వున్నారు . ఇప్పుడున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయ నాయకులను ఎమ్మెల్యేలను తీసుకుంటే ప్రస్తుత చొప్పదండి ఎమ్మెల్యే అయిన సుంకె రవి శంకర్ ది గంగాధర మండలం బురగుపెల్లి గ్రామం . ఈయన 2009 ప్రజారాజ్యం తరపున ఎమ్మెల్యేగా టికెట్ రాకపోవటం తో తెలంగాణ ఉద్దయ్యమంలో భాగం గా తర్వాత 2010 లో టీఆరేశ్ లో చేరాడు. తర్వాత పార్టీ పెద్దల ఆశీస్సులతో తలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా పని చేశారు. తర్వాత 2018 లో చొప్పదండి నియోజకవర్గం లో జరిగిన అనూహ్య పరిణామాల నేపథ్యం లో టీఆరేశ్ పార్టీ అభ్యర్థి గా రవి శంకర్ ని తెరాస పార్టీ నిర్ణయించింది. 2018 లో జరిగిన ఎన్నికల్లో రవి శంకర్ భారీ మెజారీ తో గెలుపొందారు . ప్రస్తుత మంత్రి ధర్మపురి ఎమ్మెల్యే అయిన కొప్పుల ఈశ్వర్ ది జులపెల్లి మండలం కుమ్మరి కుంట గ్రామానికి చెందిన ఆయన 2004,2008,2009,2010,2014,2018 ఎన్నికల్లో ఎమ్మెల్యే గా గెలుపొందారు. 1994 లో మేడారం ఎమ్మెల్యేగా టిడిపి తరపున పోటీ చేసి ఓడిపోయాడు . ప్రస్తుత రామగుండం ఎమ్మెల్యే అయిన కోరుకంటి చందర్ ది జులపెల్లి మండలం బాలరాజు పల్లి , కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విధ్యాసాగర్ రావ్ ది మల్లాపూర్ మండలం ఈయన 2004 లో ఇండిపెండెంట్ గా పోటీ చేసి స్వల్ప మెజారితో ఓడిపోయాడు. అది కూడా ఈయన కేటాయించిన గురతూనే ఎంపి గా పోటీ చేసిన ఇండిపెండెంట్ కి అప్పటి మెట్ పల్లి శాసన సభ స్తానం లో 20 వేల వోట్లు రావటం తో ఈ యన వొడిపోయాడు. తర్వాత 2009,2010,2014,2018 లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు . 2006 లో ఈయన మల్లాపూర్ జడ్పీటీసీ గా కూడా పని చేశారు. ప్రస్తుత హుజూరాబాద్ ఎమ్మెల్యే మాజీ మంత్రి అయిన ఈటెల రాజేందర్ డి కమలాపూర్ మండల కేంద్రం . ఈయన 2004,2008,2009,2010,2014,2018,2022 లో ఎమ్మెల్యేగా గెలుపొందారు . అలాగే హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితేల సతీష్ కుమార్ స్వంత గ్రామ హుజూరాబాద్ మండలం సింగాపురం గ్రామం . ఈయన 204,2018 లో ఎమ్మెల్యేగా గెలుపొందారు . గతంలో ఈయన 2006 లో హుజూరాబాద్ మండల పరిషత్ వైస్ ఎంపీపీ గా కూయయ పని చేశారు. ప్రస్తుత ఎమ్మెల్సీ , మాజీ మంత్రి అయిన జీవన రెడ్డి స్వగ్రామము పెగడపెల్లి మండలం బతికెపెల్లి గ్రామం . ఈయన 1985 లో జగిత్యాల ఎమ్మెల్యేగా ఎన్నికయి ఎన్టీఆర్ పర్యభత్వంలో మంత్రిగా కూడా పని చేశారు. తర్వాత ఈయన 1989 లో జరిగాన సాదారణ ఎన్నికల్లో 1996 లో జరిగిన ఉప ఎన్నికల్లో, 1999 లో, 2004, 2014 లో ఎమ్మెల్యేగా జగిత్యాల ఎన్నికయ్యారు. తిరిగి 2004 లో జరిగిన సాదారణ ఎన్నికల్లో గెలుపొంది 2006 నుంచి 2009 వరకు మంత్రి గా కూడా చేశారు . అయితే 2018 లో ఎమ్మెల్యేగా ఓడిపోయి 2019 లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో 30 వేల మెజారితో ఎమ్మెల్సీ గా ఎన్నికయ్యారు .

ఇంత మంది ఎమ్మెల్యేలు, ఎంపి లు చిన్న చిన్న గ్రామాల నుంచి ఎన్నికయినప్పటికీ చొప్పదండి నియోజకవర్గ కేంద్రం నియోజక వర్గం లో పెద్ద ఊరు , మునిసీపా లిటీ అయిన చొప్పదండి పట్టణం నుంచి ఇంతవరకు చొప్పదండి ఎమ్మెల్యే గా ఎన్నిక కాకపోవటం చొప్పదండి పట్టణానికి కి ఒక వెలితిగా కనబడుతుంది . మరి ఎక్కడ లోపం వుంది . చొప్పదండి పట్టణం లో రాజకీయ చైతన్యం లేకపోవటం తొని ఎవరూ ఎమ్మెల్యేగా పోటీ చేయటము లేదా లేక ఎమ్మెల్యే పదవి మనకెందుకులే అని చొప్పదండి పట్టణ నాయకులు అనుకుంటున్నారా అని ప్రజలు అనుకుంటున్నారు. సర్పంచ్ , జడ్పీటీసీ , ఎంపీపీ , సింగిల్ విండో ఛైర్మన్ , ఎంపీటీసీ పదవులే చాలూ అని ఇక్కడి వారు అనుకుంటున్నారా, అని ఇక్కడి ప్రజలు అనుకుంటున్నారు. ఎమ్మెల్యేగా గెలువటం పక్కకు పెడితే గుర్తింపు పొందిన ప్రదాన పార్టీల తరపున పోటీ చేసిన వారు కూడా ఎవరూ లేరు అంటే ఆశ్చర్యపోక తప్పదు .

**భవిష్యత్ లో అయినా ఎమ్మెల్యే గా ఇక్కడి వారుండాలి..**

భవిష్యత్ లో అయినా చొప్పదండి పట్టణం , మండలం నుండి ఎమ్మెల్యే , ఎంపి గా ఎవరయినా ఎదగాలని , ఇక్కడి సమస్యలను తీర్చే వారు ఇక్కడి నుండి వుండాలని ప్రజలు కోరుకుంటున్నారు . మరి ఇక్కడి ప్రజల కోరిక ఎంతవరకు నెరవేరుతుందో అని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారు..

**గతం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎమ్మెల్యేగా ,ఎంపి , ఎమ్మెల్సీ గా చేసిన వారి వివరాలు ..**

| నాయకుని పేరు : | నియోజకవర్గం | ఎమ్మెల్యే/ఎంపి | గ్రామం | ఎన్నికయిన సంవత్సరము |
|---|---|---|---|---|
| సుద్దాల దేవయ్య | నేరెల్ల , చొప్పదండి | ఎమ్మెల్యే, మంత్రి, జడ్పీ ఛైర్మన్ | జగిత్యాల మండలం అంతర్గమ్ గ్రామం | 1994,1999,2009 |
| న్యాలకొండ రామ్ కిషన్ రావ్ | చొప్పదండి | ఎమ్మెల్యే | గంగాధర మండల కేంద్రము | 1985,1989,1994 లో ఎమ్మెల్యే గా, |
| న్యాలకొండ శ్రీపతి రావ్ | చొప్పదండి | ఎమ్మెల్యే | గంగాధర మండల కేంద్రం | 1978 లో, |
| గుర్రం మాధవ రెడ్డి | చొప్పదండి | ఎమ్మెల్యే | పెగడపెల్లి మండలం మద్దెలపెల్లి | 1983 లో, |
| ముదు గంటి కృష్ణా రెడ్డి | | ఎమ్మెల్సీ | రామడుగు మండలం గుండి గ్రామం | 1979లో ఎమ్మెల్యే, |
| వెలిచాల జగపతి రావ్ | జగిత్యాల,కరీంనగర్ | ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ | రామడుగు మండలం గుండి | 1983 ,1989 లలో ఎమ్మెల్యే గా, |
| జీ. రాజేశాం గౌడ్ | జగిత్యాల | ఎమ్మెల్యే, మంత్రి, జడ్పీ ఛైర్మన్ , | జగిత్యాల మండలం అంతర్గామ | 1985 ,1995 లో జడ్పీ ఛైర్మన్ |
| ఏం . సత్యనారాయణ రావ్ | కరీంనగర్ | ఎమ్మెల్యే , ఎంపి , మంత్రి | రామడుగు మండలం వేదిరా గ్రామం | 1972 -1984 వరకు 3 సార్లు ఎంపి , 2004 లో ఎమ్మెల్యే గా |
| జువ్వడి చొక్కారావ్ | కరీంనగర్ | జడ్పీ చైర్మన్,ఎమ్మెల్యే,, ఎంపీ | కరీంనగర్ మండలం ఇరుకుల్ల గ్రామం | 1985, 1989,1991 లో ఎంపీ గా |
| గుజ్జుల రామకృష్ణా రెడ్డి | పెద్దపెల్లీ | ఎమ్మెల్యే | ధర్మారం మండల కమ్మరి ఖాన్ పేట | 1999 లో ఎమ్మెల్యే గా |
| చింతకుంట విజయ రమణా రావ్ | పెద్దపెల్లీ | ఎమ్మెల్యే | జులపెల్లి మండలం శివపెల్లీ గ్రామం | 2009 లో ఎమ్మెల్యే |
| గీట్ల ముకుంద రెడ్డి | పెద్దపెల్లి | ఎమ్మెల్యే | కాలవశ్రీరాంపూర్ మండలం కూనారం | 1989,2004 లో ఎమ్మెల్యే |
| బిరుదు రాజమళ్ళు | పెద్దపెల్లి | ఎమ్మెల్యే | సుల్తానాబాద్ మండల కేంద్రం | 1994 లో ఎమ్మెల్యే |
| చాడ వెంకట రెడ్డి | ఇందుర్తి (హుస్నాబాద్ ) | ఎమ్మెల్యే | చిగురుమామిడి మండలం | 2004 |
| దేశిని చిన మల్లయ్య | ఇందుర్తి (హుస్నాబాద్ ) | ఎమ్మెల్యే | చిగురుమామిడి మండలం లోని గ్రామం | 1985,1989,1994 లో ఎమ్మెల్యే, |
| పుట్ట మదు మంథని | | ఎమ్మెల్యే | మంథని పట్టణం | 2014 లో ఎమ్మెల్యే |
| ముద్దసాని ధామోదర్ రెడ్డి | | ఎమ్మెల్యే, మంత్రి | వీణవంక మండలం మామిడాలపల్లి | 1989,1994,1999 లో ఎమ్మెల్యే గా, |
| దుద్దిల్ల శ్రీపాద రావ్ | | ఎమ్మెల్యే, స్పీకర్ మంథని ఎమ్మెల్యే | కాటారం మండలం డాన్వాదా గ్రామం | 1985,1989 లో ఎమ్మెల్యే |
| గొట్టిముక్కల రాజిరెడ్డి | పెద్దపెల్లి | ఎమ్మెల్యే | జులపెల్లి మండలం పెద్దాపూర్ గ్రామం | |

## దివ్యాంగుల సంక్షేమంలో దేశానికి ఆదర్శం తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర వికలాంగుల సహకార కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ రామగుండం ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మణ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోని దివ్యాంగులను సమాజంలో గౌరవంగా బతికేలా వారి జీవితాల్లో వెలుగులు నింపింది సీఎం కేసీఆర్ అన్నారు.దివ్యాంగులకు గత కాంగ్రెస్ పార్టీ 500 రూపాయల పెన్షన్ మాత్రమే ఇచ్చేవారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటగా సీఎం కెసిఆర్ రెండు వేల రూపాయలు తరువాత మూడు వేలు, నేడు నాలుగు వేల రూపాయలను దివ్యాంగులకు అందిస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ రుణం తీర్చుకోవాలని రామగుండంలో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం ఎమ్మెల్యే దివ్యాంగులతో కలసి సహపంక్తి భోజనం చేసారు. ఈ కార్యక్రమం లో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ కార్పొరేటర్లు సాగంటి శంకర్, బాదె అంజలి,గాధం విజయ నందు,కల్వచర్ల కృష్ణ వేణి జంగపల్లి సరోజన బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పి.టి. స్వామీ,నడిపెల్లి మురళిధర్ రావు,రాకం వేణు,గౌస్ పాషా,చిప్ప రాజేశం,నూతి తిరుపతి,ఆడప శ్రీనివాస్, కలువల సంజీవ్,బెంద్రె నాగభూషణం దివ్యాంగుల సంఘం నాయకులు మున్నా,సంపత్,సంతోష రెడ్డి,కండెస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నాడు ప్రత్యర్థులు.. నేడు మిత్రులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్:** రాజకీయంలో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరనేది నిజమేనని కొత్తగూడెం నియోజకవర్గంలోని ఇద్దరు నేతలు నిరూపించారు. ఆ ఇద్దరు ఒకప్పుడు సొంత కుటుంభ సభ్యులే కానీ చిన్న మనస్పర్థల వల్ల ప్రత్యర్థులుగా మారి పచ్చ గడ్డి వేస్తే భగ్గు మనే స్థాయికి చేరింది వీరి శత్రుత్వం. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకునే వారు కలిసి ప్రచారానికి వెళ్లడంతో ప్రజలు ముక్కున వేలేసుకునే వారు. ఒకప్పుడు ప్రత్యర్థులుగా ఉన్న మాజీ టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా ప్రస్తుతం ఒకే పార్టీ నేతలుగా కొనసాగుతున్నారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చాణక్యం, రాజనీతి ఫలించి బద్ధశత్రువులుగా ఉన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, కొత్తగూడెం నియోజకవర్గ ప్రముఖులు ఎడవల్లి కృష్ణలు ఏకమయ్యారు. తోడల్లుళ్లైన వారిద్దరి మధ్య రాజకీయ వైరుధ్యాలు పెరిగి పెద్దవయ్యాయి...నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జిగా ఉన్న ఎంపీ రవిచంద్ర తన చాణక్యంతో వారిద్దరిని కలిపారు.దీంతో ఇరు కుటుంబాల మధ్య నెలకొన్న 14ఏండ్ల వనవాసానికి తెరపడింది, ఎంపీ రవిచంద్ర పట్టుదల, కృషితో ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో ఎడవల్లి శుక్రవారం గులాబీ కండువా కప్పుకున్న విషయం తెలిసిందే. అంతే కాదు కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటామని బీఆర్ఎస్ గెలుపులో కీలక పాత్ర పోషిస్తామని అంటున్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జిగా ఎంపీ రవిచంద్ర నేతృత్వంలో బీఆర్ఎస్ లో చేరాక కృష్ణ మొదటిసారి ఆయనతో కలిసి శనివారం రాత్రి పాల్వంచలోని తన నివాసానికి చేరుకున్నారు .ఆ వెంటనే ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తన కుటుంబ సభ్యులతో కలిసి ఎడవల్లి కృష్ణ నివాసానికి చేరి ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు.

**అన్న వనమా ను భారీ ఓట్లతో గెలిపించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తా : ఎడవల్లి కృష్ణ**

నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జిగా ఉన్న ఎంపీ రవిచంద్ర తన చాణక్యంతో వారిద్దరిని కలిపారు.దీంతో ఇరు కుటుంబాల మధ్య నెలకొన్న 14ఏండ్ల వనవాసానికి తెరపడింది, ఇరు కుటుంబాలు తమ శత్రుత్వానికి చరమగీతం పాడి ఒకటయ్యాయి.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు విలేకరులతో మాట్లాడుతూ,ఇది చాలా శుభ పరిణామం, ఆనందదాయకం అన్నారు.వీరిద్దరి కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు, సహచరులు, అనుచరులు,అభిమానులు,శ్రేయోభిలాషులు, గులాబీ శ్రేణులు ఏకతాటిపైకి వచ్చి వనమాకు, బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్ కు ఘన విజయం చేకూర్చాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.తన అన్న వెంకటేశ్వరరావును భారీ ఓట్ల మెజారిటీతో గెలిపించేందుకు చిత్తశుద్ధితో ముందుకు సాగుతానని కృష్ణ ప్రకటించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తలు సర్ధార్ పుట్టం పురుషోత్తం రావు,బత్తినీడి ఆది విష్ణుమూర్తి, ప్రముఖులు బాణాల చారి,గుండా శ్రీనివాస రావు,వీరయ్య చౌదరి,చాంద్ పాషా,శెట్టిపల్లి వెంకట్,చాపా రాములు, భూక్యా చందూనాయక్, చంద్రగిరి సత్యనారాయణ, భానుతేజ, షఫీ,గుణ, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# గుట్టను తవ్వేస్తున్నారు....

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 13 అక్షరం న్యూస్:** మండల కేంద్రంలోని పాండవుల గుట్టకు చీడపురుగులు పట్టి తొలిచి వేస్తున్నాయి. రాత్రి నాలుగు గంటల నుంచి ప్రారంభించి ఉదయం 10:30 వరకు గుట్ట మట్టిని జేసిబి తో తవ్వి అమ్ముకుంటున్నారు. మట్టి తరలింపు దూరాన్ని బట్టి రేటు నిర్ణయించి మండల కేంద్రానికి చెందిన ఒక మధ్యదళారి గత కొన్ని నెలల నుంచి మట్టి దందాను కొనసాగిస్తున్నప్పటికీ ఏ అధికారి కూడా పట్టించుకోవడంలేదనే ఆరోపణలు వస్తున్నాయి. మట్టిని లోకల్ రేట్ అయితే రూపాయలు వెయ్యి కాల్వ శ్రీరాంపూర్ దాటితే 3500 ట్రిప్పుకు రేటు నిర్ణయించి మట్టి దందాను కొనసాగిస్తున్నారు.

రెవెన్యూ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా గత కొన్నాళ్ల నుంచి ఈ గుట్ట మట్టిని తవ్వి ముట్లపల్లి, గంగారం, పందిళ్ళ, తదితర గ్రామాలకు పైరేటుకు మట్టిని తరలిస్తున్నట్లు తెలుస్తుంది. ముందుగా ప్రభుత్వ భూముల్లో మట్టిని తవ్వాలంటే రెవెన్యూ కార్యాలయంలో అనుమతులు తీసుకోవాలి అనంతరం సీనరేజీ పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఇవేవీ లేకుండానే కొందరు వ్యక్తులకు లంచాల ఆశ చూపి ఈ మట్టిని తవ్వుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.ఈ దళారి దండతో ఒకవైపు ప్రభుత్వానికి నష్టం, మరోవైపు పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుంది. ఉదయం 9 గంటల నుంచి ప్రభుత్వ కార్యాలు ప్రారంభమవుతున్న సమయంలోనే ఈ మట్టి దందాను 10 గంటల వరకు కొనసాగించి నిలిపివేస్తున్నారు. అలాగే ఆదివారం అయితే రాత్రి నాలుగు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు గుట్ట నుంచి అక్రమంగా మట్టిని తవ్వి వాహనాలలో తరలిస్తున్నారు.

దీంతో ఎంతో చరిత్ర కలిగిన పాండవుల గుట్ట రోజురోజుకు కరిగిపోతుంది. గుట్టకున్న పచ్చడి చెట్లు అక్రమంగా మట్టితవ్వకాల వల్ల పూర్తిగా కనుమరుగు అవుతున్నాయి. వెంటనే అధికారులు స్పందించకుంటే పర్యావరణానికి ముప్పు వాటిల్లడమే కాకుండా, పచ్చటి చెట్లు గుట్టకున్న చరిత్ర కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది.

## ప్రజలు కోరుకున్న పని చేయడమే కోరుకంటి పని

- వారి ఆకాంక్షలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించడమే నా మేనిఫెస్టో.
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు కోతలు, అన్నదాతల ఆత్మహత్యలే.
- బిఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి మాత్రమే కాదు,భారత రైతు సమితి కూడా.
- బిఆర్ఎస్ పార్టీ రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 13/అక్షరం న్యూస్:** ప్రజలు కోరుకున్న పని చేయడమే కోరుకంటి చందర్ పని అని బిఆర్ఎస్ పార్టీ రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. స్థానిక ప్రధాన చౌరస్తా సమీపంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు."మళ్లీ మీరు గెలిస్తే నియోజకవర్గ ప్రజలకు ఏం చేస్తారు"అన్న విలేకరుల ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ రాదనుకున్న మెడికల్ కళాశాల,ఐటి,ఇండస్ట్రియల్ పార్క్,మాతంగి నర్సయ్య ఎమ్మెల్యేగా ఉన్న కాలం నుండి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం,సింగరేణి,ప్రభుత్వ స్థలాలలో ఇండ్లు నిర్మించుకున్న వారికి,అసాధ్యమని ఆశలు వదిలేసుకు న్న ఖుర్జ్ కమ్మీ భూములకు పట్టాలు సాధించానని, ప్రజలు ఏమి కోరుకుంటారో వారి ఆకాంక్షలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించడమే తన మేనిఫెస్టోనన్నారు. తాను మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిచాక గోదావరి నదికి కరకట్ట, టూరిజం స్పాట్ గా తీర్చిదిద్ది తీగల వంతెన నిర్మాణం, నర్సింగ్ కళాశాల, మైనింగ్ పాలిటెక్నిక్, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఏర్పాటు కోసం కృషి చేస్తానన్నారు. శనివారం గోదావరిఖనిలో జరిగిన కాంగ్రెస్ సభలో పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, కర్ణాటక మంత్రి శివకుమార్ మాటలతో తెలంగాణ రైతాంగం ఆందోళన చెందుతోందన్నారు. తెలంగాణలో సాగుకు 24 గంటల కరెంటు అక్కర్లేదని, మూడు గంటల కరెంటు సరిపోతుందని, రైతులను బిచ్చగాళ్లతో పోల్చడం పట్ల ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, పచ్చని పల్లెల్లో చిచ్చు పెట్టజూస్తున్న కాంగ్రెస్ కుట్రలను తిప్పి కొట్టడానికి రైతాంగం సిద్ధంగా ఉందన్నారు.

కాంగ్రెస్ పాలనలో కరెంటులేక, సాగునీరులేక, సకాలంలో విత్తనాలు, ఎరువులు దొరకక ఆకలి చావులు, ఆత్మహత్యలు చేసుకున్న రైతాంగానికి మిషన్ కాకతీయతో చెరువులను బాగుచేసి, సాగుకు ఏటా పదివేల రూపాయల రైతుబంధునిస్తూ, 24 గంటల ఉచిత కరెంటు, సకాలంలో విత్తనాలు, ఎరువులు సరఫరా చేసి, పండించిన ప్రతి గింజను కొని రైతులను రాజుగా చేసింది కేసీఆర్ గారి పాలనలోని తెలంగాణ ప్రభుత్వం, బిఆర్ఎస్ పార్టీ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంటే భారత రాష్ట్ర సమితి మాత్రమే కాదు, భారత రైతు సమితి అని నిరూపించిందన్నారు. సభ రోజు అమరవీరుల స్థూపానికి కనీసం నివాళులైనా అర్పించని, నాటి సమైక్య పాలన ఉద్యమ ద్రోహులు, ఉద్యమకారుడినైన తనను వ్యక్తిగతంగా బదునాం చేసి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. వారి ఆరోపణలను ప్రజలు ఎవరు నమ్మడం లేదన్నారు.ఉద్యమకారులు, ప్రజలు, పార్టీలు, జండాలకతీతంగా ఒక్కటై రామగుండం మరింత అభివృద్ధి కోసం కేటీఆర్ గారికి దత్తత ఇవ్వడానికి ఈ నెల 30న కారు గుర్తుకు ఓటు వేసి, రామగుండంపై గులాబీ జెండా ఎగరవేయాలని, ఉద్యమ ద్రోహులకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ విలేఖరుల సమావేశంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ టి.బి.జి.కె.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు మాదాసు రామమూర్తి తానిపర్తి గోపాలరావు జే.వి రాజు అచ్చే వేణు చల్లగుగుల మెగిళి మెతుకు దేవరాజ్ నూతి తిరుపతి పిల్లి రమేష్ చిప్ప రాజేశం దాసరి ఎల్లయ్య బంద్రే నాగభూషణం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌పై ప్రజలకు పూర్తి నమ్మకం...

**- సీఎం కేసీఆర్ రే తెలంగాణకు శ్రీరామరక్షగా ప్రజలు భావిస్తున్నారు**
**- రాష్ట్రంలో రామగుండంలో ఎగిరేది గులాబీ జెండా**
**- రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్.**
**- జనగామ 9 వ డివిజన్ లో 500 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరిక**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 13/అక్షరం న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పై టిఆర్ఎస్ పార్టీ పై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని ప్రజలందరూ తెలంగాణకు సీఎం కేసీఆర్ శ్రీరామరక్షగా భావిస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. సోమ వారం జనగామ 9 వ డివిజన్ కు చెందిన గ్రామంలోని గ్రామ పెద్దలు,యువకులు,అర్కటిశ్రీని వాస్ ,గుమ్ముల నరేష్,సిద్ద సదన్ ,మారం రమేష్, మాకం పద్మ,మేకల శ్రీనివాస్,భీమ చక్రవర్తి,బోడ బాపు మారం లత,పెరక జయి,పెరిక రాజవ్వ, కుక్కల నితిన్,నడిపెల్లి శంకరరావు,పెదక నారా యణ,పెరడ విజయ,గంగూరి భారతి,రామరావేని విజయ,నడిపెల్లి సామ్రాజ్యం, నూతి శ్రీనివాస్ నూతి జన్మాధన్ సిలోజు శ్రీనివాస్, సిలోజు సంపత్,కాం గ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు పులి వెంకటేశ్వర్లు,బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు.అధే విధంగా జనగామ గ్రామ రాణా ప్రతాప్ యూత్ సభ్యులు,మల్లికార్జున్,దాతు రాజబాబు, ఊదరి కనకయ్య,గంగోజు కూమారస్వామి,మేకల, రామ లింగు,మేకల సంపత్,కుక్కల చంద్రమొగిలి, మల్లేప ల్లి రాజం తో పాటు గా జనగామ గ్రామ యూత్ సభ్యులు పారిపెల్లి భాగ్యరాజు,అంజీ,ఐత సాయి చరణ్,రామగిరి విశ్వతేజ,ఇరుగురాల నవీన్,సురిమ ల్ల సాయికిరణ్,సంబోదు శివ,జనగామ శ్రావణ్, విష్ణు వర్దన్,సంజయ్, జలంపెల్లి లక్ష్మణ్, మారుతి సాయి, కుక్కల వినయ్,మేకల ఆరవింద్, పారిపెల్లి అరవింద్ లు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారి సమక్షంలో బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు. వారిని ఎమ్మెల్యే గారు గులాబీ కండువాలు కప్పి పార్టీ లోకి అహ్వానించారు. వారిని ఎమ్మెల్యే గారు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దన్నారు ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాన్ని అందిస్తూ ప్రతి ముఖం లో ఆనందం నింపుతుంది తెలంగాణ ప్రభుత్వం అన్నారు. సీఎం కేసీఆర్ పాలన పట్ల వారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల కు చెందిన వారు యువకులు ప్రజలు అందరూ బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రూపొం దించిన మ్యానిఫెస్టో సబ్బండ వర్గాలకు లబ్ధి చేకూరుతుందని సీఎం కేసీఆర్ గారు మానవీయ కోణంలో ఆలోచన చేసి బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో తయారు చేశారని అన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ కి భారీ మెజారిటీ అందించాలని అన్నారు. రామగుండం నియోజకవర్గం లోని గులాబీ సైనికులంతా బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ను ప్రతి గడపకు తీసుకువెళ్లాలనిరామగుండం లో గులాబీ జెండా గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపు నిచ్చారు.జనగామ గ్రామ త్రిలింగరాజరాజేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమం లో స్థానిక బీ.ఆర్.ఎస్ పార్టీనాయకులు కార్పొరేటర్ జనగామ కవిత సరోజినీ,జనగామ నర్సయ్య,తోకల రమేష్, జనగామ చంద్రయ్య,కలవేన రవీందర్,అర్కుటి శంకర్,ఉదారి రాజమొగిలి,ఆర్.కె. నేత,బొమ్మెర కృష్ణ మూర్తి,గుమ్ముల అంజయ్య, గోలివాడ రాజబాబు, జనగామ సాయిలు, గుండబోయిన రాజు, గుండబోయిన సదన్, ముత్యాల రమేష్, పులి రాయమల్లు,ఉదారి రవీందర్, అడబాత్తుల శ్రీనివాస్, కొండ రవీందర్, సిద్ద తిరుపతి, అర్కుటి గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.












# రహదారి మీద పడిన ఆయిల్..






**- ప్రమాదాలు జరగకుండా సత్వర చర్యలు తీసుకున్న ట్రాఫిక్ పోలీసులు...**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 12/అక్షరం న్యూస్:** ఏసిఈ కంపెనీ కి చెందిన భారీ యంత్రం ఇంజన్ లో సమస్య ఏర్పడి అందులోని ఆయిల్ మొత్తం సింగరేణి బంగ్లా ఏరియా వద్ద రహదారి మీద పోవడంతో ఆ దారిలో వచ్చే వాహనాలు అదుపుతప్పి క్రిందపడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్స్ గమనించి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ కి సమాచారం అందించగా,సత్వరమే ఇన్స్పెక్టర్ స్పందించి ప్రమాదాలు జరగకుండా ఇద్దరు కానిస్టేబుల్స్ నియమించి ట్రాఫిక్ ని కంట్రోల్ చేయించారు.ఇసుక లోడ్ తెప్పించి ఆయిల్ పడిన చోట వేయించారు. అయిల్ మృదు స్వభావాన్ని పోయేలా చేసి వాహనాలను ప్రమాదాల నుండి కాపాడారు.

భారీ యంత్రం ఇంజన్ లో సమస్య ఏర్పడి ఆయిల్ మొత్తం లీక్ అయి రహదారి మీద పడిన క్షణాల్లోనే స్పందించి దీపావళి పండుగ పూట ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకున్న ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ని ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్స్ మురళీ,భూపతి రెడ్డి,మధుకుమార్ లను పోలీస్ ఉన్నతాధికారులతో పాటుగా ప్రజలు అభినందించారు.

# మాజీ మావోయిస్టు చంద్రన్నను ఎవరు నమ్మద్దు

- పార్టీ డబ్బులు ఎత్తుకెళ్లి మోసం చేశారు
- భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
- జేఎండబ్ల్యూపి డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేష్

**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 13 అక్షరం న్యూస్:** సి పి ఐ మావోయిస్టు పార్టీ నుండి డబ్బులు ఎత్తుకుని పోయిన బందారపు మల్లయ్య (చంద్రన్న)ను విప్లవ ప్రజలు, అమరవీరుల కుటుంబాలు ఎవరు నమ్మవద్దని భారత కమ్యూనిస్టు మావోయిస్టు పార్టీ జయశంకర్ భూపాలపల్లి మహబూబాద్ వరంగల్ పెద్దపల్లి జిల్లాల డివిజన్ కమిటీ కార్యదర్శి కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ కోరారు. ఈ మేరకు జేయండబ్ల్యుపి మావోయిస్టు పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేష్ పేరుతో మీడియాకు ప్రకటన విడుదల చేశారు. పెద్దపల్లి జిల్లా, ముత్తారం మండలం, మచ్చుపేట గ్రామానికి చెందిన బందారపు మల్లయ్య (చంద్రన్న) 1986-87 మద్యలో గత పీపుల్స్ వార్ పార్టీ లోకి రిక్రూట్ అయినాడు. అప్పటి నుండి మంథని ఏరియాలో చంద్రన్న పేరుతో దళ సభ్యుడి నుండి కమాండర్ గా, జిల్లా కమిటీ మెంబర్ గా పనిచేసాడని తెలిపారు. మంథని ఏరియాలో పనిచేస్తున్న క్రమంలో భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన పోరాటలన్నింటికి నాయకత్వం వహించాడు. భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలన్నింటిలో ప్రజలు అరెస్టులను, నిర్బంధాలను ఎదుర్కొని ధైర్యంగా పోరాడుతూ ఎంతోమంది కామ్రేడ్స్ బూటకపు ఎన్కౌంటర్లలో అమరులయ్యారని పేర్కొన్నారు. ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో కామ్రేడ్ గట్టన్న కామ్రేడ్ అమృతక్కతో పాటు దాదాపు ఎనిమిది మంది కామ్రేడ్స్ వారి ఆశయ సాధనలో అమరులయ్యారన్నారు. ఉద్యమ అవసరాలరీత్యా



2003 లో దండకారణ్యానికి బదిలీ అయి గడ్చిరోలిలో జిల్లా కమిటీ మెంబర్ గా, జిల్లా కమిటీ కార్యదర్శిగా పని చేసాడు. పార్టీలో ఉన్నప్పుడు ప్రజల కోసం ఎన్నో కష్టనష్టాలకోర్చి, నిర్బంధాన్ని ఎదుర్కొని విప్లవ నిబద్ధతతో పనిచేశాడని తెలిపారు. కాని ఉద్యమంలో వస్తున్న ఎగుడు దిగుడులను, మారుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకోలేక నిర్బంధం పెరిగి దాడులు జరగడంతో ప్రాణ భయంతో విప్లవ ప్రజలకు ద్రోహం చేసి డబ్బులు ఎత్తుకుని పారిపోయాడు. కాబట్టి బందారపు మల్లయ్యను విప్లవ ప్రజలు, అమరవీరుల కుటుంబాలు ఎవరు నమ్మవద్దని తెలియ చేశారు.

# న్యాయం గెలిచింది.. నామినేషన్ ఓకే...

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ రమణారావు

**పెద్దపల్లి టౌన్ నవంబర్ 13 అక్షరం న్యూస్:** పెద్దపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తన నామినేషన్ సజావుగానే ఉన్నట్టు విజయరమణ రావు తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ. చింతకుంట విజయరమణ రావు నామినేషన్ సక్రమంగానే ఉందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తన అనుచరులతో నాకు విదేశాల నుండి భారీగా లావాదేవీలు అయినట్టు, నాకు బీఎండబ్ల్యూ ఓ కారు ఉన్నట్టు, పాసుపోర్టు ఉన్నట్టు దొంగ డాక్యుమెంట్లు సృష్టించి, నా ఫోటోలను, మార్ఫింగ్ చేసి తనపై తప్పుడు ఆరోపణలు చేసినట్టు ఆయన తెలిపారు. నాకు అసలు పాసుపోర్టే లేదు



అని వారు తెలుపుతూ ఈ దుష్ప్రచారంలో ప్రజాస్వామ్యం గెలిచిందని వారు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చేస్తున్న తప్పుడు ఆరోపణల వ్యవహారాలను పెద్దపల్లి ప్రజలు గమనిస్తున్నారని, అతనికి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# అభ్యర్థుల నామినేషన్ల స్క్రూటీ నిర్వహణ






- రిటర్నింగ్ అధికారి జే. అరుణ శ్రీ
- ఐదు నామినేషన్ల తిరస్కృతి

**జ్యోతి నగర్, నవంబర్ -13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** సోమవారం,నవంబర్ 10, రామగుండం ఈ నెల 3 నుండి 10 వ తేదీ వరకు అభ్యర్థులు సమర్పించిన నామినేషన్లను స్క్రూటినీ నిర్వహించినట్లు రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే. అరుణ శ్రీ తెలిపారు. సోమవారం రామగుండం ఆర్.వో. కార్యాలయం నందు నిర్వహించి న నామినేషన్ దరఖాస్తుల స్క్రూటీని కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలన అధికారి,రిటర్నింగ్ అధికారి,ఏ.అర్.ఒ.లు పాల్గొనడం జరిగిందన్నారు. రిటర్నింగ్ అధికారి జే. అరుణ శ్రీ మాట్లాడుతూ, నామినేషన్ దరఖాస్తు ప్రక్రియ నవంబర్ 10 సాయంత్రం 3 గంటలకు ముగిసిందని, స్వీకరించబడిన మొత్తం దరఖాస్తులు, స్వతంత్ర అభ్యర్థుల, రాజకీయ పార్టీల అభ్యర్థుల నామినేషన్ దరఖాస్తు పత్రాలలో అఫిడవిట్, ఇతర వివరాలపై అభ్యర్థులకు వివరణ ఇవ్వడం జరిగిందని ఆర్.ఒ.అరుణశ్రీ తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులు, రాజకీయ పార్టీల అభ్యర్థుల నామినేషన్ దరఖాస్తుల పరిశీలనలో ఫామ్ ఏ, ఫామ్ బి, ఫామ్26 డిపాజిట్, బ్యాంక్ అకౌంట్, ఫోటో కాపీ, ఇతర అంశాల పై వివరణ ఇస్తూ నామినేషన్ దరఖాస్తు ఆమోదం, తిరస్కరణ తీరును అభ్యర్థులకు ప్రత్యక్షంగా తెలియజేయడం జరిగిందన్నారు. రామగుండం నియోజకవర్గ పరిధిలో నవంబర్ 10 నాటికి మొత్తం 31 మంది అభ్యర్థులకు గాను 51 నామినేషన్ దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ఇందులో దరఖాస్తుల స్క్రూటినీ అనంతరం మొత్తం 31 మంది అభ్యర్థులకు గాను,ఐదుగురు(5) తిరస్కరించబడి, 26మంది ఆమోదం పొందారు. మొత్తం 51 నామినేషన్ దరఖాస్తులకు సంబంధించి 6 దరఖా స్తులు తిరస్కరించబడి,మిగిలిన 45 దరఖాస్తులు ఆమోదం పొందినట్లు, వాటి వివరాలను అభ్యర్థుల సమావేశంలో వెల్లడించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లిఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రానా, అర్. ఒ. అరుణ శ్రీ,ఏ.ఆర్.వో. లు కుమారస్వామి, రామ్మోహన్ రావు, జ్యోతి,మనో హర్ మీడియా అండ్ కమ్యూనికేషన్ ప్లాన్ నోడల్ అధికారి రజినిలి, తదితరులు పాల్గొనడం జరిగింది.

**ఐదు నామినేషన్ల తిరస్కరణ**

రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్లు వేసిన ఐదుగురు అభ్యర్థులు సరైన డాక్యుమెంట్లు ఇతర నిబంధనలు అనుసరించ కపోవడంతో వాటిని తిరస్కరించారు తిరస్కరించిన వారిలో స్వతంత్ర అభ్యర్థులు మార్క వెంకటేశ్వర్లు దాసరి కోటేశ్వరరావు పెద్దపల్లి సాయికుమార్ తమవేని రాజ కొమురయ్య మహాభారత్ పార్టీ అభ్యర్థి గంద్ర విజయలక్ష్మి ఉన్నారు 31 మంది నామినేషన్లు వేయగా ఐదుగురు నామినేషన్లు తిరస్కరణతో 26 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు అయితే ఉపసంహంలో నాటికి కొందరు ఉపసంహరించుకునే అవకాశం ఉంది. 15వ తేదీ తుది జాబితా విడుదలవుతుంది. గుర్తులు కూడా కేటాయిస్తారు.

## నామినేషన్ల స్క్రూటిని ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

-నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారంనామినేషన్ స్క్రూటీని ప్రక్రియ




**పెద్దపల్లి, నవంబర్ -13:** అక్షరం న్యూస్: పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్క్రూటిని ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. సోమవారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించి నామినేషన్ల స్క్రూటిని ప్రక్రియను పరిశీలించారు. లికలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి నామినేషన్లు స్కూటీని ప్రక్రియను ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ పకడ్బందీగా చేపట్టాలని, పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి దాఖలు అయిన నామినేషన్లను నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హత గల నామినేషన్ వివరాలు తెలియజేయాలని రిటర్నింగ్ అధికారికి సూచించారు. నామినేషన్లు ఉపసంహరణకు నవంబర్ 15 వరకు గడువు ఉందని, నవంబర్ 15న సాయంత్రం పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా విడుదల చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సి.హెచ్. మధుమోహన్, తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీలో భారీ చేరికలు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 13 అక్షరం న్యూస్:** బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష గారి సమక్షంలో పెద్దపల్లి స్వగృహం నందు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుండి పెద్ద ఎత్తున పార్టీలో చేరగా వారికి కండువా కప్పి బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష పార్టీలోకి ఆహ్వానించారు. ఓదెల మండలం ఇందుర్తి గ్రామం నుండి బీఆర్ఎస్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ బొమ్మ ప్రదీప్ గౌడ్ పార్టీలో చేరగా వారితో పాటు జక్కే సందీప్, వెలిశని ప్రశాంత్, కుమార స్వామి, మండల శ్రీనివాస్ గట్టు నవీన్ తదితరులు పార్టీలో చేరడం జరిగింది. పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామం నుండి చిప్పకూర్తి శంకర్ ఆధ్వర్యంలో గ్రామ 5వ వార్డ్ మెంబర్ ఇనగందుల శ్రీనివాస్ గౌడ్, 8వ వార్డు మెంబర్ ముత్యం ఉమాగౌడ్, బీఎస్పీ పార్టీలో చేరారు. అలాగే నేడు బంధం పల్లి, చిన్న కాల్వల, కొంతం వాడ, నర్సాపూర్ గ్రామాల నుండి వివిధ పార్టీల నాయకులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పార్టీలో చేరడం జరిగింది. అదేవిధంగా గుజరాత్ రాష్ట్రం నుండి పలువురు బీఎస్పి నాయకులు నేడు పెద్దపల్లి బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష గారిని కలిసి తమ వంతు సహాయంగా 4000 రూపాయలు విరాళంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు రాచర్ల నవీన్, చిప్పకూర్తి శంకర్, కురుమ చంద్రమౌళి, బొబ్బిలి లింగయ్య గౌడ్, కస్తూరి కళ్యాణి, ఇరుగురాల స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా బొగ్గు రవాణా చేస్తున్న సింగరేణి కాంట్రాక్టర్ పై కేసు నమోదు

**పెద్దపల్లి రూరల్ నవంబర్ 13 అక్షరం న్యూస్:** గోదావరిఖని 11 మైన్ నుండి రాఘవపూర్ రైల్వే స్టేషన్ కు తరలించాల్సిన బొగ్గు కాంట్రాక్టర్ నరసింగరావు పెద్దపల్లి పరిధిలో గల ఇటుక బట్టీలకు అక్రమంగా తరలించి అధిక రేటుకు విక్రయించాడు. ఈ సమాచారం మేరకు రంగంపల్లి వద్ద సింగరేణి సెక్యూరిటీ లో పనిచేసేటువంటి జూనియర్ ఇన్స్పెక్టర్ ఉమేష్ సిబ్బంది, టీ ఎస్ 25 టీ 3939 గల నెంబర్ గల లారీని పట్టుకున్నారు. జూనియర్ ఇన్స్పెక్టర్ ఫిర్యాదు మేరకు కాంట్రాక్టర్ నర్సింగరావుపై మరియు డ్రైవర్ కార్తీక్ పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## ఒక్కసారి అవకాశం ఇచ్చి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించండి

-బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రాణి రుద్రమ





**రాజన్న సిరిసిల్ల జిల్లా /వీర్నపల్లి మండల/నవంబర్12(అక్షరం న్యూస్):** కేంద్రంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రాణి రుద్రమ ఆదివారం వారసంత కావడంతో జనాలు ఎక్కువగా ఉండడంతో ప్రజలకు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించండి ఒక్క అవకాశం ఇచ్చి చూడండి అంటూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గురుకుల దేవేందర్ రెడ్డి, ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, ఓబీసీ అధ్యక్షులు తిరుపతి, ప్రకాష్ నాయక్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరేష్, దిశ కమిటీ మెంబర్ బట్టు పీరియ, బూత్ అధ్యక్షులు లింబాద్రి, సీనియర్ నాయకులు బోడ మల్లేశం,ఖజిబాబు,వినోద్, ప్రవీణ్, రఘుపతి ,తదితరులు పాల్గొన్నారు.

## మూడోసారి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో మంత్రి కేటీఆర్ ను గెలిపించుకుందాం...

**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండల/ నవంబర్ 13 (అక్షరం న్యూస్):** కేంద్రంలో మంత్రి కేసీఆర్ సంపూర మద్దతు తెలిపిన వీర్నపల్లి మండల గిరిజన ఆత్మీయ సమ్మేళన సభను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడవసారి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని రాలిగా తరలివచ్చి కెసిఆర్ వీర్నపల్లి మండల గిరిజనుల సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ భూల సంతోష్ నాయక్, జడ్పిటిసి గుగులోతు కళావతి సురేష్ నాయక్, మహిళ అధ్యక్షురాలు కల, మండల నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఒక్కసారి అవకాశం ఇవ్వండి...

- సింహం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి..
- ఈ ప్రాంతం మీద నాకే ఎక్కువ హక్కు ఉంది
- ఇండియా ఫార్వడ్ బ్లాక్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పత్తిపాక సురేష్






**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండల/నవంబర్12(అక్షరం న్యూస్):** కేంద్రంలో అల్ ఇండియా ఫార్వడ్ బ్లాక్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పత్తిపాక సురేష్ ఆదివారం వారసంతా కావడంతో జనాలు ఎక్కువగా ఉండడంతో ప్రచారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు ప్రచారంలో భాగంగా వీర్నపల్లి మండలంలోని ప్రచారం చేయడం జరిగింది. అందులో భాగంగా ఈ ప్రాంతంలో అక్కడే గొంగడి అక్కడే అన్నట్టు ఎట్లున్న ప్రాంతం అట్లనే ఉన్నది పేరుకే ఈ ప్రాంతం మండలం అయింది. గానీ ఒక మండలానికి ఉండవలసిన కనీస వసూలైతే ఏమి కనపడట్లేదు అదేవిధంగా చెప్పాలంటే ఎంపీ వినోద్ కుమార్ ఆయన పదవిలో ఉన్నప్పుడు ఈ ప్రాంతాన్ని దత్తకు తీసుకున్నట్లు తెలిసింది. మరి దత్త తీసుకున్న మండలం మండలానికి ఉండవలసిన కనీస వసతులు ఏమి కూడా కనబడట్లేదు అదేవిధంగా ఆలోచన చేస్తే ఇక్కడ ఎంపిడిఓ ఆఫీస్ కావచ్చు ఎమ్మార్వో ఆఫీస్ కావచ్చు ఆర్డిఓ ఆఫీస్ కావచ్చు ఈవెన్ పోలీస్ స్టేషన్ కానుంచి అన్ని కూడా కిరాయి గంటా కాబట్టి మరి అభివృద్ధి ఎక్కడ జరిగింది. మాకైతే ఇంక కనబడట్లేదు ఎట్లున్న రోడ్లు కట్టడం ఉన్నాయి కనీసం ఇక్కడ నెట్వర్క్ కూడా సరిగ్గా లేదు మరి అభివృద్ధికి పేరుగా మారిన కేటీఆర్ ఇక్కడ ఏం చేస్తున్నట్లు మన అంటే ఇక్కడ స్థానికంగా నాయకుడు లేకపోవడం వల్ల ఈ అభివృద్ధికి మీరంతా కూడా దూరమైనట్లు కనిపిస్తా ఉన్నది.నాయకుడు అనేటోడు ఎంత దగ్గరగా ఉంటే అభివృద్ధి అంతా బాగా జరుగుతుంది అని చెప్పేసి నేను అనుకుంటా ఉన్నాను ఎందుకంటే మనకు మన నాయకుడు 150 కిలోమీటర్ల దూరంలో ఉండడు కాబట్టి రాబోయే కాలంలో స్థానికంగా ఉన్నోడిని లోకల్ ఉన్నోడిని మాత్రమే మీరందరూ కూడా ఎన్నుకోవాలి ఇప్పుడు ప్రస్తుతం ఉన్న రాజకీయాలు మీరు ఇప్పుడున్న ఎలక్షన్స్ చూస్తే మాత్రము స్థానికంగా ఇప్పుడు పోటీ చేసే వాళ్లంతా కూడా స్థానికేతరులు బిజెపి అయితే నేమి బిఎస్పి అయితేనేమి బీఆర్ఎస్ అయితేనేమి కాంగ్రెస్ అయితేనేమి కూడా ఉన్నత వర్గము మరి ఒక బీసీ బిడ్డగా ఈసారి ఈ ప్రాంతం నుండి పోటీ చేస్తున్న ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి నేను అభ్యర్థిగా పోటీ చేస్తాం కాబట్టి నేను ఒక బీసీ బిడ్డని సిరిసిల్ల వాసవిడిగా ఈ ప్రాంతం మీద నాకే ఎక్కువ హక్కు ఉందని చెప్పేసి నేను అంటా ఉన్నాను అదే విధంగా ఇక్కడి ప్రజలు అనుకుంటే మీరు నన్ను అరగంటలో కలవ గలుగుతారు. లేదు నేనైనా ఒక గంటలో మిమ్ములను కలుసుకోగలుగుతాం ఏ పని చేసిన దగ్గర సంబంధం చూసుకోవాలి ఈసారి స్థానికుడికే అవకాశం ఇవ్వాలని చెప్పేసి ప్రత్యేకంగా వీర్నపల్లి మండల గ్రామస్తులు అయిన గ్రామస్తులు అందరిని కూడా నేను కోరుతున్నాను అదేవిధంగా ఊరు మీద దొంగలు పడ్డారు దొంగలు పడితే మనం ఏం చేస్తాం మనం తరిమికొడతాం ఈసారి ఓట్ల కోసం ఆ దొంగలంతా కూడా ఊరు మీద పడతా ఉన్నారు కాబట్టి ప్రతి ఒక్కరు స్థానికంగా ఉన్న ప్రజలు ఓటుతో ఈ దొంగలకు బుద్ధి చెప్పాలని కోరుకుంటా ఉన్నాను ఈ అవకాశం ఇచ్చిన కాశీం అన్న కి ప్రత్యేకమైన ధన్యవాదములు మళ్లీ వస్తా త్వరలో మనందరం అద్భుతమైన మార్పు కోసం ప్రయత్నం చేస్తా ఉన్నాము కాబట్టి ఇక్కడ యువకులంతా గ్రామస్తులంతా సహకరించి ఈ మార్పులు కూడా మీరందరూ భాగస్వాములు కావాలని చెప్పి కోరుకుంటా ఉన్న అని అన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి సింహం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండేటి రవితేజ,బొద్దు బాలు,చొప్పదండి నిఖిల్,మసూరి సాయితేజ, వాసం ప్రవీణ్,గుడ్ల అవినాష్ ,అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసిలో 3000 దీపాలతో మిరుమిట్లుగొలిపే దీపావళి వేడుకలు






**జ్యోతి నగర్ నవంబర్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టిపిసి రామగుండంలో దీపావళి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు రామగుండం తెలంగాణ ప్రాజెక్టుల చీఫ్ జనరల్ మేనేజర్ కేదార్ రంజన్ పాండు నాయకత్వంలో 3000 దీపాలు వెలిగించి అద్భుతమైన దీపావళి వేడుకలను జరుపుకున్నారు. ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలు, మంత్రముగ్ధులను చేసే మ్యాజిక్ షోతో ఉత్సవాలు కొనసాగాయి. ఈ కార్యక్రమాలు పిల్లలు మరియు పెద్దలు ఇద్దరికీ ఆనందం కలిగించాయి. సాయంత్రం రుచికరమైన విందు మరియు అద్భుతమైన క్రాకర్ షోతో ముగిసింది. , సీనియర్ జనరల్ మేనేజర్లు విభాగ అధిపతులు దీప్తి మహిళా సమితి సభ్యులు , యూనియన్ ప్రతినిధులు, సంఘాలు, మరియు అనేకమంది అధికారులు మరియు వారి కుటుంబ సభ్యులు, హాజరైన అందరూ దీపావళి పండుగ శోభలో మునిగిపోయారు.

# అంబేద్కర్ విగ్రహానికి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కౌన్సిలర్





**-చిన్న బోనాలలో దళితులకు ఏ ఒక్కరికి దళిత బంధురాలే..**

**-తెలంగాణ 119 అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి అభ్యర్థులు గెలిపించండి**

**-10వ వార్డ్ బిజెపి కౌన్సిలర్ బోల్గం నాగరాజు గౌడ్**

**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ నవంబర్ 13 (అక్షరం న్యూస్):**

సిరిసిల్ల పట్టణం పదవ వార్డు చిన్న బోనాల పరిధిలోని ముష్టిపెల్లి అంబేద్కర్ విగ్రహానికి భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి స్థానిక పదవ వార్డు బిజెపి కౌన్సిలర్ బోల్గ%శీ% నాగరాజు గౌడ్ మరియు అంబేద్కర్ కుల సంఘల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాగరాజు గౌడ్ మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల హైదరాబాదులో నిర్వహించిన అణగారిన వర్గల విశ్వరూప మహాసభలో పాల్గొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ న్యాయమైన డిమాండ్ పట్ల సానుకూలంగా స్పందించి ఎస్సీ వర్గీకరణ కోసం త్వరలోనే కమిటీ వేస్తామని చెప్పి సాధ్యమైనంత త్వరలో ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టసభల్లో ప్రవేశపెట్టి ఆమోదింప చేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హామీ ఇచ్చారని అన్నారు. ఈ సందర్భంగా పదవ వార్డ్ ఎస్సీ వర్గాల పక్షాన మోడీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ భారతదేశంలో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, ఈరోజు ప్రపంచమంతా భారతదేశం వైపు చూసేలా అభివృద్ధి చేశాడని అన్నారు. ప్రధానమంత్రి గడిచిన పది సంవత్సరాలలో ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకొని భారతదేశాన్ని కొత్త మలుపులు తిప్పారని ఉన్నారు. అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణ%శీ% మరియూ ముస్లిం మహిళలో వివక్షతను నిర్మూలించడానికి త్రిపుల్ తలాక్ బిల్లు, అఖండ భారత్ లక్ష్యంగా ఆర్టికల్ 370 రద్దు, పాకిస్తాన్ గుండెల్లో రైళ్లు పరిగెత్తించే విధంగా సర్జికల్ స్ట్రైక్, బీసీ కమిషన్ కి రాజ్యాంగ బద్ధ హోదా, మహిళలకు 33% రిజర్వేషన్లు బిల్లు కల్పించి భారతదేశ అత్యున్నత పదవి రాష్ట్రపతి పదవిని ఒకసారి దళితులకు మరొకసారి గిరిజన మహిళకు ఇచ్చి బిజెపి వారి పట్ల గల చిత్తశుద్ధిని చాటుకుందని అన్నారు. ఇంకా భవిష్యత్తులో ఎన్నో మంచి పనులు చేయాల్సి ఉంది కావున ఇట్టి విషయాలను గ్రహించి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులను నిర్ణయాలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీలు 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉన్న బిజెపి అభ్యర్థులను గెలిపించి భారత ప్రధాని నరేంద్ర మోడీ కి కొత్త శక్తిని ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్లు గడుస్తున్న దళితులకు చేసింది ఏమి లేదని, దళిత ముఖ్యమంత్రిని చేస్తానని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని, అందరికీ దళిత బంధు ఇస్తానని మాయ మాటలు చెప్పి దళితులను ముఖ్యమంత్రి కేసీఆర్ మోసం చేశాడని ఆరోపించారు. పదవ వార్డు చిన్న భవనాలలో యాబై నుండి వంద దళిత కుటుంబాలు ఉన్నాయని ఏ ఒక్కరికి దళిత బంధు రాలేదని మండిపడ్డారు. ఇప్పుడు18 మంది మంత్రులు ఉండే తెలంగాణ క్యాబినెట్ లో మాదిగలకు కనీస స్థానం కల్పించకుండా అవమానించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గ్రహించి ఈ ఎన్నికల్లో కెసిఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎస్సీలు ఒకటై ఆయా నియోజకవర్గాల్లో ఉన్న బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన డిఎస్పి ఉదయ్ రెడ్డి





**రాజన్న సిరిసిల్ల జిల్లా /వీర్నపల్లి మండలం /నవంబర్ 13 (అక్షరం న్యూస్ ):**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు సోమవారం వీర్నపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వీర్నపల్లి గర్జనపల్లి వన్ పల్లి గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన సిరిసిల్ల డిఎస్పి ఉదయ్ రెడ్డి ఈ సందర్భంగా డిఎస్పి ఉదయ్ రెడ్డి మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగాలని అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రహరీ గోడ సీసీ కెమెరాలు ఏర్పాటు మొదలైనవి ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. ప్రజలు వాతావరణంలో వినియోగించుకోవాలని. ఎస్సై నవత, కానిస్టేబుల్ ప్రశాంత్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఒకసారి అవకాశం ఇచ్చి చేతి గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించండి..

**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా /వీర్నపల్లి మండలం /నవంబర్ 13 (అక్షరం న్యూస్):** మండల కేంద్రంలోని గర్జనపల్లి బంజరు పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి సోమవారం పార్టీ కార్యకర్తలతో కలిసి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు అనంతరం పార్టీలో నూతనంగా చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 400 గ్యాస్ సిలిండర్ 4000 పెన్షన్ మొదలైన సంక్షేమ పథకాలు అందిస్తాం ఒక్కసారి అవకాశం ఇచ్చి చేతు గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మండల యూత్ అధ్యక్షుడు మండల నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# సోమవతి అమ్మవారి నారాయణునికి కళ్యాణం





**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండల /నవంబర్ 13 (అక్షరం న్యూస్ ):**

కేంద్రంలో శ్రీ సీత రామాంజనేయ స్వామి ఆలయంలో సోమవతి అమ్మవారి కళ్యాణము ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లో ఈ నెలలో అమావాస్య తో కూడిన సోమవారం వస్తుందో ఆరోజు గృహిణిలు సౌభాగ్యవతులు సోమవతి అమావాస్య నోము కోవడం జరుగుతుందని దీని ఉద్దేశం ఏంటంటే రావి చెట్టుకు 108 ప్రదక్షిణలు సౌభాగ్యంగా ఉండాలని ఈ అమావాస్య కోటి గ్రహణాలతో సమానం అందుకోసం అందరూ అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలతో ఉండాలని రావి చెట్టు చుట్టూ 108 ప్రదక్షిణలు చేస్తారు అమ్మవారు కృప కటాక్షం మన మీద ఉండాలని ఆరోజు ఉపవాసం ఉంటారని అన్నారు. అనంతరం రావి చెట్టు చుట్టూ ఒక 16 చుట్టూ తిరిగి హోమం చేసి అమ్మవారికి నారాయణునికి కళ్యాణం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జోరుగా కొనసాగుతున్న బీఆర్ఎస్ ప్రచారం...

**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండలం /నవంబర్ 13 (అక్షర న్యూస్):** వన్ పల్లి కేలోత్ తండా గ్రామాలలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి మాట్లాడుతూ వివిధ సంక్షేమ పథకాలు అందిస్తున్న మంత్రి కేటీఆర్ ను కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దేవరాజు, గ్రామసులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తోంది రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్

-రాష్ట్ర వికలాంగుల సహకార కార్పోరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి







**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 13/అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని రాష్ట్ర వికలాంగుల సహకార కార్పోరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి అన్నారు.సోమవారం గోదావరిఖని మార్కండేయ కాలనీలో జరిగిన దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని దివ్యాం గులకు నాలుగు వేల రూపాయల పెన్షన్ అందిస్తూ జీవితాల్లో వెలుగు నింపుతుంది సీఎం కేసీఆర్ అన్నారు.బీఆర్ఎస్ పార్టీ ద్వారానేదివ్యాంగుల అభివృద్ధి సాధ్యం అవుతుందని చెప్పారు.కాంగ్రెస్, బిజెపి పార్టీ మోసం మాటాలు నమ్మవద్దన్నారు. రామగుండం నియోజకవర్గంలో దివ్యాంగులకు ఆసరాగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నిలుస్తున్నరని ఎన్నికల్లో కార్ గుర్తుకు ఓటు వేసి రామగుండం నియోజకవర్గంలో కోరు కంటి చందర్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ఎర్రబెల్లిని ఢీకొట్టాలంటే అంత ఈజీ కాదు



**కొడకండ్ల, నవంబర్13(అక్షరం న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు తెలియని వ్యక్తి లేడంటే అతిశయోక్తి కాదు. చిన్నా, పెద్దా పండు ముసలి వరకు దయన్నా అంటూ నిండు మనసుతో పిలిచే మంచి పేరున్న వ్యక్తి దయన్న అని ప్రజల అభిప్రాయం అంతలా పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత ఎర్రబెల్లిది.ఎంతో మంది నాయకులు తమని ప్రజలు కలవడానికి పోతే అర కిలోమీటర్ దూరం ఉంచే నాయకులు వున్నారు కానీ తన దగ్గరకు ఎంత మంది వచ్చి తమ సమస్యలు చెప్పుకున్న ఓపికగా విని సాధ్య సాధ్యాలను బట్టి పరిష్కరించడంలో దయార్ధ హృదయుడు దయన్న అని పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు కొనియాడుతున్నారు.ఎర్రబెల్లి దయాకర్ రావు మంత్రి పదవి పొందిన నాటినుండి రాష్ట్ర వ్యాప్తంగా పాలకుర్తి నియోజక వర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో ఉరికించిన నాయకుడు మన దయన్న అని అంటున్నారు. అదే విధంగా మంత్రి పదవి వచ్చి రాష్ట్ర పర్యటనలతో ఎంత బిజీగా వున్న తనను నమ్ముకున్న పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతీ ఒక్క గడప కష్ట సుఖాలలో పాలు పంచుకుంటు,యవ్వనస్థులు సైతం ముక్కు మీద వేలు వేసుకునే విధంగా తన స్టామినాతో నిత్యం నియోజకవర్గ స్థాయిలోని ప్రతీ గ్రామాన్ని సందర్శిస్తూ ఎప్పుడూ కళ్లెదుటే కనబడుతడు దయన్న అంటూ సంబరాన్ని ప్రదర్శిస్తున్నారు యువకులు.ఈ విదంగా ప్రతీ ఒక్కరి నాలుకలో నానిపోయిన దయాకర్ రావును ఓడించాలంటే పాలకుర్తి నియోజకవర్గంలో అంత ఈజీ కాదని,దయాకర్ రావు కు ఎదురులేదని ప్రజలు అంటున్నారు. అదేవిధంగా నవంబర్30 న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో దయ్యన్న భారీ మెజారిటీతో గెలవాలని కొడకండ్ల మండల నాయకులు విస్తృత ప్రచారం చేస్తూ ఓటర్ల మద్ధతు కోరుతుండగా దయ్యన్నకు హ్యాట్రిక్ అందిస్తామని,సర్వేలు ఎన్ని వచ్చిన దయన్నకు ఎవరు సాటి రారని, ప్రజల మనసు గెలిచిన మారాజు మా దయ్యన్న అని,రైతు బిడ్డ రైతు భాద తెలిసినోడు,చిన్న స్థాయి నుండి వచ్చినోడు కాబట్టి ప్రతీ కార్యకర్తతో ఆత్మీయత పంచుకుంటడు ఇన్ని కలగలిసిన దయ్యన్నను అందరం కలిసి కట్టుగా గెలిపించుకుంటామని, తప్పకుండా దయన్నకు భారీ మెజారిటీ ఇస్తామని,తప్పకుండా గులాబీల జెండలు ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.

# భద్రాచలం ప్రాంతానికి పది కిలోమీటర్ల దూరంలో ఎన్నికల సభకు వస్తావ్, రామయ్యను దర్శించుకోవాలన్న సోయలేదా కేసీఆర్..

**- భద్రాచలానికి వస్తే.. భద్రాచల రామయ్య కు, ప్రజలకు ఇచ్చిన హామీల గురించి,భద్రాచలం ప్రజలు గల్లాపట్టి నిలదీస్తారన్న భయమా.**

**- భద్రాచలం శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ పొదెం వీరయ్య...**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 13 /అక్షరం న్యూస్ :** దక్షిణ అయోధ్య అయిన భద్రాచలం ప్రాంతం అంటే నీకెందుకు అంత చిన్నచూపు కెసిఆర్.గత 15 రోజుల్లో మూడుసార్లు జిల్లా పర్యటనకు వచ్చిన నీకు రామయ్యను దర్శించుకోవడానికి సమయం లేదా భద్రాచలం మీద ఉన్న ప్రేమ ఇదేనా,భద్రాచల రామయ్య మీద ఉన్న నిబద్ధత ఇదేనా,రామయ్య నే పట్టించుకోని వాడు,ఈ ప్రాంత ప్రజలను ప్రాంత సమస్యలను పట్టించుకుంటాడా ఒక్కసారి ఆలోచించండి ప్రజలారాభద్రాద్రి రాముడు, తెలంగాణ దేవుడు అంటూ ఆనాటి తెలంగాణ ఉద్యమంలో ప్రతి గొంతుక నినాదంగా రామయ్య పేరుని ఉచ్చరించారు.భద్రాద్రి రామయ్య లేనిది తెలంగాణ మాకు అవసరం లేదనే కదా తెలంగాణ ప్రజలందరం కొట్లాడి తెచ్చుకున్నాం తెలంగాణ.కానీ ఈనాడు,మాయమాటల కెసిఆర్ భద్రాద్రి రామయ్యను, భద్రాచలం ప్రజలను 100 కోట్లు, 1000 కోట్లు అంటూ నయవంచనకు గురి చేశాడు. రామాలయ అభివృద్ధికి ఇచ్చిన హామీ గురించి, భద్రాచల వరద బాధితులకు శాశ్వత పరిష్కార నిమిత్తం ఇచ్చిన హామీ గురించి భద్రాచల ప్రజలు ఎక్కడ నిలదీస్తారనే భయంతోనే కేసీఆర్ భద్రాద్రి గడ్డపై అడుగుపెట్టడం లేదు.టిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావుకి కెసిఆర్ ని భద్రాచలంనికి తీసుకువచ్చి సభ పెట్టించడం చేతకాదు కానీ.కెసిఆర్ తో కొట్లాడి నిధులు తెచ్చి భద్రాచల రామాలయాన్ని భద్రాచలం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాడంట ఇతగాడు. భద్రాచలం ప్రజలు మీ దగ్గరికి ఓట్లు అడగటానికి వచ్చే బిఆర్ఎస్ నాయకులను ఈ విషయంపై నిలదీయండి.భద్రాచలానికి కేవలం 5 కిలోమీటర్ల దూరంలో జరిగే ఎన్నికల సభకు కేసీఆర్ ను తెచ్చుకోవడం చేతనవుతుంది కానీ, అదే కేసీఆర్ ని రామయ్య పాదాల దగ్గరకు ఎందుకు తీసుకురాలేకపోతున్నారు అని ఓట్ల కోసం వచ్చే బీఆర్ఎస్ నాయకులను నిలదీసి అడగండి ప్రజలారా నియోజకవర్గ ప్రజలు ఈ విషయాన్ని గమనించండి టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఎన్ని సంవత్సరాలలో రామయ్య కి పట్టు వస్త్రాలు సీఎం హోదాలో తీసుకురాని కేసీఆర్, కనీసం ఎన్నికల టైం లో కూడా భద్రాచల ప్రాంతానికి రాలేదంటే, రేపు మరలా గెలిస్తే భద్రాచల ప్రాంతాన్ని కన్నెత్తైనా చూస్తాడా.భద్రాచలం నియోజకవర్గ ప్రజలారా ఈ నియంత కెసిఆర్ పాలనలో వివక్షతకు గురవుతున్న మనం ఇకనైనామేల్కోవాలి..మాయ మాటల దొర కేసీఆర్ కు,దొర బానిసగా మన దగ్గరికి వస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావుకు ఈ ఎన్నికల్లో ఓడించి సరైన బుద్ధి భద్రాచలం ప్రజలు చెప్పాలని కోరుకుంటున్నాను.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ నాయకుల జోరు

**- ముదిరాజ్ బజార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య**

**- పొదెం వీరన్న గెలుపు భద్రాచలం అభివృద్ధికి మలుపు అంటూ,యూత్ కాంగ్రెస్ నినాదాలు.**

**- ముదిరాజ్ బజార్ పురవీధుల్లో, హోరెత్తిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం...**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 13/ అక్షరం న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచలం శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య ముదిరాజ్ బజార్లో యూత్ కాంగ్రెస్ మరియు ఎన్.ఎస్.యు.ఐ నాయకులు నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది.ముందుగా సాయిబాబా మందిరంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, సర్వమత ఆరాధ్య దైవం సాయిబాబా ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. అనంతరం ముదిరాజ్ బజార్ పురవీధుల్లో యూత్ కాంగ్రెస్ శ్రేణులు, ఎన్.ఎస్.యు.ఐ యువకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీరయ్య గారు గడప, గడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీరయ్య స్వయంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల కార్డులను వ్రాసి ముదిరాజ్ బజార్ ప్రజలకు అందజేయడం జరిగింది.ప్రచారంలో భాగంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ.ప్రతి ఏటా గోదావరి వరదలతో ముదిరాజ్ బజార్ ప్రాంత వాసులు భయభ్రాంతులకు గురవుతున్నారని, కనీస ముందస్తు జాగ్రత్తలు కానీ, కరాకట్టను ఎత్తు మరియు పొడవును పెంచి వరదను అరికట్టే విషయంపై ఆలోచన చేసి ఇక్కడ వారికి ధైర్యాన్ని కలిగించలేకపోయిందని. కిందటి సంవత్సరం వరదకు నష్టపోయిన వారికి వరద స్వయంగా ఇస్తానన్న 10,000/-రూపాయల ఆర్థిక సహాయాన్ని ముదిరాజ్ బజార్ ప్రజలకు పూర్తిస్థాయిలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇవ్వలేకపోయిందని. భద్రాచలం ప్రాంతానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆశ చూపిన ఏ హామీ కూడా కార్యరూపం దాల్చలేదని, కేవలం మాటలకే పరిమితం అయ్యాయని.ఇంటికో ఉద్యోగం అంటూ గద్దెనెక్కిన కేసీఆర్, ఈరోజు వరకు ఏ ఒక్క చదువుకున్న నిరుద్యోగి కూడా ఉద్యోగ అవకాశం కల్పించలేకపోయాడని. కిందటి ఎన్నికల ముందు ఎన్నికల హామీగా నిరుద్యోగ భృతి 3016/- ఇస్తానని చెప్పి రెండవసారి గద్దెనక్కి నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువకులను పచ్చిగా మోసం చేశాడని. భద్రాచలం ప్రజల సమస్యలు, విద్యార్థి, నిరుద్యోగ సమస్యలు పరిష్కారం కావాలి అంటే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దించాల్సిందే.

100 కోట్లు, 1000 కోట్లు అంటూ, భద్రాచలం రామయ్య ను, భద్రాచల నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన సీఎం కేసీఆర్ ను గద్దెదించేందుకు భద్రాచల నియోజకవర్గ ప్రజలు నడుం బిగించి, భద్రాచల ప్రాంతం నుంచే వారి ఓటమికి తొలి అడుగు వేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.ఈనెల 30వ తారీఖున జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలబడుతున్న నా ఎన్నికల గుర్తు హస్తం గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని ఆయన అన్నారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో మీరు నన్ను భాగస్వామిని చేస్తే, రామాలయ అభివృద్ధితో పాటు, భద్రాచల ప్రాంత ప్రజల ప్రతి సమస్యను తీర్చేందుకు మరో రామదాసు లాగా కృషి చేస్తానని ఆయన ప్రజలకు మాటిచ్చారు.

ముదిరాజ్ బజార్ నందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్,పొదెం మధు చంద్ర,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, తమ్మల వెంకటేశ్వర్లు,బంధం శ్రీనివాస్ గౌడ్,చెంచు సుబ్బారావు, రాగం సుధాకర్, సూరంపూడి రాంప్రసాద్, రాస మల్ల రాము, బలబద్రి మణికంత, శ్యామ్,వరుణ్ టిడిపి నాయకులు ఎస్.కె అజీమ్, కుంచాల రాజారాం,చిట్టిబాబు, రామకృష్ణ, మహిళా కాంగ్రెస్ నాయకులు పందాల సరిత,బొంత రమణ,ఎస్ కే వసీమా, ఎస్కే హసీనా,రూపా దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండాని కింద పడనీయం...

**- నియోజకవర్గ సమావేశంలో నాయకుల ప్రతిజ్ఞ**
**- తుది శ్వాస వరకు ఎర్రజెండా తోనే**
**- పార్టీ బలోపేతానికి కృషిచేద్దాం**
**- పొత్తు ధర్మాన్ని పాటిద్దాం**
**- సీపీఐ జాతీయ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత రావు**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 13/ అక్షరం న్యూస్ :** తుది శ్వాస వీడేంతవరకు ఎర్రజెండాతోనే ఉంటామని నియోజకవర్గ సమావేశంలో నాయకులు ప్రతిజ్ఞ చేశారు .ఈ సందర్భంగా సోమవారం నూప పోతయ్య అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగా హేమంతరావు పాల్గొని మాట్లాడారు . గొంతులో ప్రాణం ఉన్నంత సేపు ఎర్రజెండా కింద పడ నీయమని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు పొత్తు ధర్మాన్ని పాటించాలని ఆయన కోరారు. ఈ రాష్ట్రంలో బిఆర్ఎస్ చేస్తున్న అవినీతి అరాచక పాలను.దేశంలో బిజెపి చేస్తున్న మతోన్మాద శక్తులు ఓడించడానికి ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకోవడం జరిగిందన్నారు. ఈ ఎన్నికలను ప్రామాణికంగా తీసుకొని దేశంలో బిజెపిని రాష్ట్రంలో బి ఆర్ ఎస్ సాగనంపేందుకు సిపిఐ పోరాటం ఉధృతంగా చేస్తున్నారు. అవసరానికి కమ్యూనిస్టులను వాడుకొని అవసరాలు తీరాక వదిలేసిందని ఆయన మండిపడ్డారు . దేశ రాష్ట్ర రాజకీయాల్లో మార్పులు రావడం కోసం ఈ పొత్తు జరుగుతుందని కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థిగా సిపిఐ పార్టీకి కూనం నేనీ సాంబశివరావు పోటీలో ఉన్నారని మన సమస్యల పట్ల అసెంబ్లీలో గొంతు వినిపించేందుకు మన నాయకుడిని గెలిపించుకోవడం కోసం అక్కడ కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఈ క్రమంలో భద్రాచలంలో ఎమ్మెల్యే అభ్యర్థిగాపొందేం వీరయ్య ను గెలిపించేందుకు సిపిఐ ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు.పార్టీ. వీడడం బాధాకరం సిపిఐ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాం ప్రసాద్ పార్టీని వీడడం బాధాకరంగా ఉందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఇటువంటి సందర్భంలో పార్టీ కార్యకర్తలకు అన్యాయం చేసి వెళ్ళటం బాధాకరమన్నారు సొంత గూటికి చేరిన సిపిఐ నాయకులు మాజీ సర్పంచ్ కొర్సా రమేష్ మండల పరిధిలోని పెద్దార్లగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొరస రమేష్ సోమవారం జాతీయ సమితి సభ్యులు బాగా హేమంతరావు రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వర రావుజిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో తిరిగి పార్టీ కండువా కప్పుకున్నారు. ఇటీవల సిపిఐ పార్టీని వీడి భద్రాచలం ఎమ్మెల్యే పొందేం వీరయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ఆయన సిపిఐ పార్టీ సిద్ధాంతాలకు దూరంగా ఉండలేక తిరిగి సొంత గూటికి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కొందరి ప్రోద్భలం తో పార్టీ వీడే లాగా చేశారని తొందరలోనే నాకు కనువిప్పయిందని తిరిగి సొంత పార్టీలోకి చేరటం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు ములుగు జిల్లా సమితి సభ్యులు నల్లబోయిన రవికుమార్ ఆసంటి ప్రసాద్ కిలిమి ఎల్లారెడ్డి నోపా తిరుపతిరావు పాల్వంచ రామారావు నాని పల్లి భద్రం ఉప్పులూరి వెంకట నరసమ్మ కనితి మంగమ్మ కారం రమణమ్మ బొల్లోజు వేణు కరుణాకర్ రెడ్డి తాటిపూడి రమేష్ ఎస్ వి ఎస్ నాయుడు మీసాల భాస్కరరావు రాములు గంగాధర్ మహేష్ కుమారి అడ్డగర్ల తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యతరగతి వ్యాపార వర్గాలలో దూసుకుపోతున్న సుత్తి కొడవలి చుక్క



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 13 /అక్షరం న్యూస్ :** భద్రాచలం పట్టణ వ్యాప్తంగా మధ్యతరగతి వ్యాపార వర్గాలలో సిపిఐఎం ఎన్నికల గుర్తు సుత్తి కొడవలి చుక్క దూసుకుపోతుందని స్పష్టమవుతుంది. యువకుడు సంస్కారవంతుడైన కారం పుల్లయ్య అభ్యర్థిని పట్టణంలోని వ్యాపార మధ్యతరగతి వర్గాలు పూర్తిస్థాయిలో బలపరుస్తున్నట్టుగా కొట్టచిన్నట్టు కనబడుతుంది. ప్రధానంగా పట్టణంలోని నాలుగో వార్డు పరిధిలో గొల్ల బజార్ ఇందిరా మార్కెట్ సూపర్ బజాజ్ సెంటర్ తోపాటు కూరగాయల మార్కెట్ పరిసర ప్రాంతాలలో వ్యాపార మధ్య తరగతి సెక్షన్ల ఎన్నికల బాధ్యులైన పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరం వెంక రెడ్డి నాలుగో వార్డ్ మాజీ వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు నేతృత్వంలో అభ్యర్థి కారం పుల్లయ్య డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వ్యాపారస్తులు పెద్ద ఎత్తున కారం పుల్లయ్యకు స్వాగతం పలికి భద్రాచలం నియోజవర్గంలో సిపిఎం పార్టీ లేని లోటు ఈ ఐదు సంవత్సర కాలంలో చూసామని భవిష్యత్తులో అలాంటి పొరపాటు మరోసారి జరగకుండా కారం పుల్లయ్యను గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. మధ్యతరగతి కుటుంబాలలోని ప్రజలు కూడా భద్రాచలం అభివృద్ధికి ఒక రూపాయి నిధులు కేటాయించని అహంకారి పాటేన బిఆర్ఎస్ పార్టీకి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి భద్రాచల ప్రజల ఐక్యతను కేసీఆర్ కు రుచి చూపిస్తామని స్పష్ట చేస్తున్నారు.భద్రాచలం పట్టణాన్ని నిర్లక్ష్యం చేస్తున్న బీఆర్ఎస్ కి అభివృద్ధికి నిధులు సాధించలేని కాంగ్రెస్ పార్టీకి ఏకకాలంలో బుద్ధి చెప్పి ఈ ఎన్నికలలో సిపిఐఎం పార్టీని తిరిగి గెలిపించుకొని భద్రాచల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ఇటు మధ్యతరగతి అటు వ్యాపార వర్గా ప్రజలు ముక్తకంతో ఆ పార్టీ నాయకత్వ బృందానికి హామీ ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. సిపిఐఎం పార్టీకి ఆదరణను చూపిస్తున్న ప్రజలకు కారం పుల్లయ్య ధన్యవాదాలు తెలుపుతూ తనను గెలిపిస్తే భద్రాచల సమగ్ర అభివృద్ధికి నిర్దిష్టమైన ప్రణాళికతో ప్రజలందరూ భాగస్వామిని చేసి అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా సోషల్ మీడియా బాధ్యులు బి రమేష్ కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట రామారావు సంతోష్ పట్టణ కమిటీ సభ్యులు నాగరాజు చేకోటి శ్రీనివాస్ కొరడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూరు నియోజకవర్గంలో త్రిముక పోటీ

- బరిలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి
- హైట్రిక్ కోసం బిఆర్ఎస్ అభ్యర్థి రసమయి ప్రయత్నం
- ఎలాగైనా గెలుపు తమదేనంటున్న కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు







**కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 13 (అక్షరం న్యూస్):** మానకొండూరు నియోజకవర్గం పరిధిలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి.ఇటు బిఅర్ఎస్, అటు కాంగ్రెస్, మరియు బిజెపి మానకొండూర్ కంచు కోట పై జెండా ఎగరవేయాలి అని పట్టుదలతో రాజకీయ రోజు రోజుకు వేడెక్కుతుంది.మానకొండూరు నియోజకవర్గం నుండి భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ మూడు పార్టీలు బరిలో నిలిచాయి ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు విశ్వ ప్రయత్నాలు చేస్తూ గెలుపు కోసం ప్రత్యర్థులపై విమర్శనాస్త్రాలు గుప్పిస్తూ ఓట్లు రాబట్టుకునే పనిలో పడ్డారు.బిఆర్ఎస్ పార్టీ నుండి మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రచారం పెద్ద ఎత్తున కొనసాగిస్తూ ప్రభుత్వ పథకాలను అన్ని మండలాల్లో చేరుకునే విధంగా చేయడమే కాకుండా, అధికార పార్టీ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో ముందుకు సాగుతూ ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు.కాంగ్రెస్ నుండి కవ్వంపల్లి సత్యనారాయణ అధికార పార్టీని ఢీ కొట్టేందుకు కాంగ్రెస్ కార్యకర్తలను సన్నద్ధం చేస్తున్నారు.అదే విధంగా కవ్వంపల్లి సత్యనారాయణ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత 6 గ్యారంటీలను ఏ విధంగా అమలు చేస్తదో తెలుపుతున్నారు. మొత్తంగా చూసుకుంటే నియోజవర్గ వ్యాప్తంగా రెండు పార్టీల మధ్య విపరీతమైన పోటీ నెలకొన్నట్లు రాజకీయ విశ్లేషకులు వాపోతున్నారు.అధికార పార్టీపై, హస్తం నేతలు తమ ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు పార్టీలో చేరికలను ప్రోత్సహిస్తూ, మాజీలను, ఇతర పార్టీల నాయకులను ఆహ్వానిస్తూ ప్రజల్లో బలం పెంచుకుంటున్నారు.బిజెపి నుండి ఆరేపల్లి మోహన్ బరిలో ఉన్నారు.కార్యకర్తలందరినీ అంతా ఏకం చేసీ తన సత్తాను చాటాలనుకుంటున్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ఓటర్లను అభ్యర్థించనున్నట్లు సమాచారం కాగా ఇదివరకు అధికార పార్టీలో ఉన్న ఆరెపల్లి మోహన్ పార్టీ మారడంతో అధికార పార్టీ ఓటర్లను భాజపా వైపు తీసుకెళ్తాడని టాక్ వినిపిస్తుంది.వివిధ పార్టీల నుండి స్వతంత్ర అభ్యర్థులు సైతం శాసనసభ ఎన్నికల్లో మానకొండూరు నియోజకవర్గం నుండి అభ్యర్థులు పోటీపడనున్నారు.భారత రాష్ట్ర సమితి పక్షాన నిలబడిన రసమయ బాలకిషన్ ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలని దృక్పథంతో కార్యకర్తల సహకారంతో గ్రామ గ్రామాన ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు.బరిలో నిలిచిన వారిని ఎవరినితక్కువ అంచనా వేయాల్సినా పరిస్థితిలేదు.కాగా గెలుపు పై ఎవరి అభిప్రాయం వారు వ్యక్తం చేస్తున్నారు.

## బిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు ఒకటే..





**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 13/ అక్షరం న్యూస్:** స్వతంత్ర అభ్యర్థి గా రంగంలోకి దిగిన శ్రీ సోమారపు సత్యనారాయ ఈ రోజు 21 వ డివిజన్ల్ లో ముబారక్ నగర్, విద్యుతు నగర్ లొ ఇంటింటి ప్రచార కొనసాగించారు,రాపొలు కుసుమ, కొదాటి ప్రవీణ్,సంపంగి శ్రీను,అలి బాబా,ఎత్తిరి కుమారస్వామి, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము నిర్వహించారు,ఈ బస్తి బాట కార్యక్రమంలో శ్రీ సోమారపు సత్యనారాయణ మాట్లాడుతూ ఇక్కడ ఉన్న రోడ్స్,డ్రైనేజీ,వీధి దీపాలు,అలాగే 24 గంటల మంచి నీరు సౌకర్యం మీకు అందిచండం జరిగిందని,మీరు రైల్వే స్టేషన్ కి వేల్లాలంటే ఎంతో ఇబ్బంది పడేది. నా హయంలో నే రైల్వే ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. రామగుండము లో పేద పిల్లల కోసమని హాస్టల్, గర్ల్స్ హాస్టల్ ఏర్పాటు చేయడం జరిగింది,అలాగే ఇంటర్ మీడియట్ పిల్లలు దూరం వెళ్లి చదువుకుంటున్నారని వాళ్ళ కోసం ఇంటర్మీడియట్ కాలేజీ ఏర్పాటు చేయడం జరిగిందని,అలాగే ఇక్కడ ఒక ఐటీఐ,ఒక కాలేజ్ కూడా ఏర్పాటు చేశాను,ముస్లిం సోదరులు అడగగానే కబరస్తాన్ కాంపౌండ్ వాల్ నిర్మించాను,అలాగే పేదవారికి మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ఇక్కడ ఈఎస్ఐ హాస్పిటల్ తీసుకావచ్చాను, కాని ఇపుడు ఉన్న పాలకులు కనీసం హిస్పిటల్ కి స్థలం కూడా కేటాయించలేదు,ఇలా ప్రజలకు ఉపయోగపడే అనేక రకాల పనులను చెసి, ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గం గా తీర్చిదిద్దాను.మీరు ఒకసారి ఆలోచించండి నా కన్నా ముందు తర్వాత వచ్చిన పాలనను చూసి నట్లయితే,నా హయంలో జరిగిన అభివృద్ధి ఎప్పుడు జరగలేదు, అందుకని మీరు ఓటు వేసేటప్పుడు ఆలోచించి ఐదు సంవత్సరాలు మిమ్మల్ని పాలించే నాయకుడు మంచివాడైతే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది మరొక్కసారి నేను స్వతంత్ర అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను గతంలో నన్ను ఏ విధంగా ఆదరించారొ ఇప్పుడు కూడా మీ అందరి ఆశీస్సులతో మరొకసారి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను దయచేసి నన్ను గెలిపించాలని,మరింత అభివృద్ధి చేస్తానని కోరారు. ఈ కార్యక్రమంలో సోమారపు అరుణ్ లావణ్య మాజీ మేయర్ రాజమణి, హనుమంతు ,అభిలాష్, గౌస్,జహంగీర్ బాబా, మాజీ కార్పొరేటర్లు పిడుగు కృష్ణ,కోదాటి ప్రవీణ్,వడ్లూరి రవి,రవి నాయక్,కిషన్ రావు, వీరన్న,పత్తి సంజీవ్, సుభాష్, నారాయణ రెడ్డి,బిక్షపతి దీటి వెంకటస్వామి, చంద్రశేఖర్ గౌడ్,సంపంగి శ్రీనివాసు,కమల్ గౌడ, రాజుడేవిడ్,రాయ మల్లు,రమణారెడ్డి,సురేష్ అడ్వకేట్ సురేష్,రాయాలింగు,పాశం రాజు,వీరేశం, సునిల్,సురెందరు,అరవిందు,కిషోర్,సురేష్,రాకేష్ వాసు,కృప,శ్యామ్ రాజ్, రవి, నిఖిల్, యశ్వంత్, ప్రకాష్, కార్తీక్, వరుణ్, సంపత్,రాజు, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిమెంట్ బెంచీలు అందజేత




**కొడకండ్ల, నవంబర్13(అక్షరం న్యూస్):** కొడకండ్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కీ.శే.దామెర శ్రీహరి(మందుల షాప్) జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు లయన్ దామెర సరేష్,లయన్స్ క్లబ్ జిల్లా అంగర్ రిలీఫ్ చైర్మన్ సహకారంతో సోమవారం రోజున ప్రజలు కూర్చొవడానికి10 సిమెంట్ బెంచీలు మండల కేంద్రంలో పబ్లిక్ స్థలంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు పేరం రాము,ప్రధాన కార్యదర్శి దోర్నం ప్రభాకర్,ట్రెజరర్ గాజుల రాములు,ఇజియస్ రాష్ట్ర డైరెక్టర్ అందె యాకయ్య,సభ్యులు సుంకరనేని కోటేశ్వరరావు,దామెర రమేష్,రవీందర్,రాపోలు సుదర్శన్, పెద్దపూడి ప్రసన్న,నర్మెట ఉపేందర్, చెన్న ఉపేందర్,మోడపల్లి సోమన్న పాల్గొన్నారు.

## కుంజా ధర్మా గెలుపును కాంక్షిస్తూ విస్తృతంగా ప్రచారం చేస్తున్న బిజేపి శ్రేణులు



**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 13:** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కుంజా ధర్మా గెలుపు ను కాంక్షిస్తూ సోమవారం నాడు బిజేపి శ్రేణులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా భారతీయ జనతా పార్టీ భద్రాచలం అసెంబ్లీ కో కన్వీనర్ బిట్రగుంట క్రాంతి కుమార్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కు గత 10సంవత్సరాల నుంచి రేషన్ కార్డులు ఇవ్వలేని అధికార పార్టీ కి ప్రభుత్వాన్ని నడిపే అర్హత లేదన్నారు. దళిత ముఖ్యమంత్రి దళితులకు మూడు ఎకరాల భూమి నిరుద్యోగ భృతి రైతులకు ఉచిత ఎరువులు అంటూ దొంగ హామీలతో గద్దె ఎక్కిన కెసిఆర్ అన్ని వర్గాలను మోసం చేసారని అన్నారు. దళిత బందు పేరుతో దళితుల నుండి కమీషన్లు కై పోటీపడి అటు కాంగ్రెస్ ఇటు బిఆర్ఎస్ కోట్ల రూపాయలు దండుకున్నారు. గిరిజన మహిళను రాష్ట్రపతి గా చేసిన ఘనత మోడీ దేనని అలాగే ములుగు లో గిరిజన యూనివర్సిటీని ప్రకటించటం మహిళలకు 33%రిజర్వేషన్ బీజేపీ ప్రభుత్వానికే సాధ్యమని అన్నారు.తెలంగాణాలో బీసీ ముఖ్యమంత్రి హామీతో వస్తున్న భారతీయ జనతా పార్టీకి అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీ అభ్యర్థి కుంజా ధర్మన్న నీ అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు ముత్తారం రత్తయ్య చంద్రమౌళి యడవల్లి శేషగిరి రావు బందా మధు కొండేటి చంద్రశేఖర్ చిడెం జగదీష్ చిడెం జగన్ మోహన్ రావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన కమ్యూనిస్టులు






**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 13/ అక్షరం న్యూస్:** భాస్కర్ రావు భవన్లో సోమవారం సాయంత్రం ఏఐటియుసి సిపిఎం నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి కమ్యూనిస్టులు పూర్తి మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేస్తామని బీఆర్ఎస్ దోపిడి పాలనను ప్రజల లోకి తీసుకెళ్లి వివరిస్తామని అన్నారు. రాజ్ ఠాకూర్ మాట్లాడు తూ... 25 సంవత్సరాలుగా ఈ ప్రాంత సమస్యలపై పోరాటం చేస్తున్న నాకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సామెల్ మడ్డి ఎల్లయ్య,సంగి సమ్మయ్య,మద్దెల దినేష్, కానకరాజు, శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దీటి బాలరాజు,పాతిపెల్లి ఎల్లయ్య,ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, ఎండీ ముస్తఫా, గట్ల రమేష్, యుగంధర్,యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ శివ,ప్రవీణ్,రంజిత్,నాగరాజు,తదితరు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం పోరాడింది పొన్నం ప్రభాకర్

- తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ



**కరీంనగర్/సైదాపూర్,నవంబర్13(అక్షరం న్యూస్):**తెలంగాణ కోసం పోరాడింది పొన్నం ప్రభాకర్ అని, తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాడ కొండల్ రెడ్డి అన్నారు. మండలంలోని దుద్దెనపల్లి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో భాగంగా గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనుల గూర్చి గ్రామస్థులకు తెలియజేస్తూ, తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల గురించి ఇంటింటికి తిరుగుతూ వివరిస్తూ అందరూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ ఉద్యమ నాయకుడు పొన్నం ప్రభాకర్ చేతి గుర్తుకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చిన్న వెంక టేశం,వేముల శ్రీనివాస్, తిరుపతి,గణేష్,రాజు,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రేవూరికి మద్దతుగా కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం



**వరంగల్ జిల్లా/సంగెం/నవంబర్13/అక్షరం న్యూస్:** సంగెం మండలంలోని గుంటూరుపల్లి,నల్లకుం టలో సోమవారం పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డికి మద్దతుగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందిమళ్ళ శ్రీకాంత్ అధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజలను కలుస్తూ కరపత్రంలో ముద్రించిన ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. చేతి గుర్తుకు ఓటేసి రేవూరి ప్రకాశ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పజలను కోరారు. ప్రజలను కలుస్తున్న క్రమంలో బి ఆర్ ఎస్ కు ఓటేసే ప్రసక్తే లేదని, చల్లా ధర్మారెడ్డి అనుచరులకే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత చాలా ఉందని ప్రజలే చెబుతున్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, మ్యానిఫెస్టోలో పెట్టిన అన్ని పథకాలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని నాయకులు తెలిపారు. ప్రచారంలో పాల్గొన్న వారు జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు, గుంటూరుపల్లి గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు పాతూరి రామారావు, పసునూరి కుమారస్వామి, సీనియర్ నాయకులు పసునూరి భాస్కర్, గోపాలపు రాధాకృష్ణ,కొంగరి భాస్కరరావు,దండా నరేష్, వినయ్, నాగార్జున, మందలపు శ్రీనివాస్ ,దిలీప్, చాగంటి వెంకటేశ్వర్లు, గద్దె శివ, కొరటాల అప్పారావు,కొనకంచి సుబ్బారావు, పూర్ణచందర్రావు, భద్రయ్య,అభిరామ్ ,వార్డు సభ్యులు పసునూరి చంటి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ప్రాంతాన్ని చీకటి చేయాలని చూస్తున్నారు





**- కుందన్ పల్లి గ్రామ ప్రజలకు అండగా ఉంటా..**
**- ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాను..**
**- రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రాజ్ ఠాకూర్.**
**- మైనారిటీలకు 12% రిజర్వేషన్ అని మైనారిటిలను మోసం చేసిన బీఆర్ఎస్.**

**గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి(రామగుండం) నవంబర్ 13 అక్షరం న్యూస్:** ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం 20,21,22 డివిజన్ లలో నిర్వహించిన పాద యాత్ర కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొని ఇంటింటా ప్రజలను కలిసి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.
ఈ సందర్బంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ బీ పవర్ ప్లాంట్ ను మూసివేసి రామగుండం ప్రాంతన్ని చీకటి మాయం చేయాలని బిఆర్ఎస్ చూస్తుందని ఆరోపించారు. ఈ ప్రాంతం బాగుపడాలి,దోపిడి జరుగవద్దు,ప్రశ్నించేవారు ఉండాలని అన్నారు.
స్థానిక శాసన సభ్యుడు చేతకాని తనంతో ఈ ప్రాంతం అభివృద్ధి కాలేదని ఆరోపించారు. కుందన్ పల్లి బూడిద ను అమ్ముక్కుంటున్నాడు అని అన్నారు. కుందన్ పల్లి ప్రజలకు అండగా ఉంటానని,గ్రామ సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. గోదావరిలో నిండ నీరు ఉన్న అది దూకి చాచడానికే తప్ప త్రాగడానికి పనికి రావని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆటో డ్రైవర్లను కార్మికులుగా గుర్తించి వారికి ఇండ్లు ఇస్తామని,సొంత స్థలం ఉంటే 5 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇస్తామని అన్నారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి ?10,000 ఆర్థికంగా ఇస్తామని అన్నారు. ప్రజలందరూ నా గెలుపు భాధ్యత తీసుకొని నన్ను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ అడ్డగోలుగ, ఉద్యోగాల దోపిడి, బూడిద దోపిడి, ఇసుక దోపిడి చేసి అక్రమంగా సంపాదించిన డబ్బుతో 10వేలు రూపాయలు ఇచ్చి ఓట్లు కొందమని వస్తున్నారని,ప్రజాహితం కోరుకునే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రామగుండంలో పవర్ ప్లాంట్ ను ప్రాంభించి స్థానికులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తానని అన్నారు.
బిఆర్ఎస్ పార్టీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,దళిత బందు,బీసీ బందు,మైనారిటీ బందు,ఇంటికొ ఉద్యోగం, మైనారిటీలకు 12శాతం రిజర్వేషన్ ఇస్తామని అని చెప్పి మోసం చేశారని అన్నారు.
కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీ లైన ప్రతి కుటుంబానికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, పది లక్షల వరకు ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత 10 లక్షల వరకు వైద్యం, ఉంటే ఇల్లు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తామని అన్నారు. మహిళలు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం,చేయవచ్చని తెలిపారు. గ్యారెంటీ లను అమలు చేస్తాం. రామగుండంలో పుట్టిన బిడ్డగా మన ప్రాంతాన్ని అభివృద్ధి చెయ్యాలని పోరాటం చేస్తున్న నాకు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.





# బిజెపి పార్టీలో చేరిన చర్లపల్లి ముదిరాజు యువత....

**- రాజ్యాధికారం కోసం ఎన్నో యేళ్ళుగా ఉద్యమాలు చేస్తున్న బీసీ ఉద్యమకారులరా ఏకంకండి.**
**- బీసీ రాజ్యాధికారం సాధించాలంటే బిజెపితోనే సాధ్యం.**
**- మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి.**

**హనుమకొండ /పరకాల/ నవంబర్13, అక్షరం న్యూస్:** రాజ్యాధికారం కోసం ఎన్నో ఏళ్లుగా ఉద్యమాలు చేస్తున్న బీసీ ఉద్యమకారులరా ఏకంకండి బీసీ ముఖ్యమంత్రి గా ప్రకటించిన బిజెపి పార్టీకి సహకరించండి అని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. సోమవారం పరకాల నియోజకవర్గంలోని నడికూడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన ముదిరాజు యువత పరకాల బిజెపి పార్టీ కార్యాలయంలో ఇతర పార్టీలకు రాజీనామా చేసి బిజెపి పార్టీలో చేరారు. వారికి పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి బిజెపి కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు పోలు శ్రీకాంత్, పరుష బోయిన ప్రశాంత్, గట్టు భరత్, బండి రాజు, శీలం శంకర్, బొల్లారం ప్రశాంత్, బొల్లారం మహేష్,




బొల్లారం అజయ్, నందిపాటి రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నో ఏళ్ల నుండి బీసీ రాజ్యాధికారం కోసం ఉద్యమాలు చేస్తున్న బీసీ నాయకులు ఒకసారి ఆలోచించండి మనకు బిజెపి పార్టీ ఒక అవకాశం ఇచ్చింది. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరకాల నియోజకవర్గం లోని ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ లందరు బిజెపి పార్టీలో చేరుతూ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ ను బలపరుస్తున్నారని అన్నారు.
ఈనెల 30 తారీఖున మన బీసీ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ ను భారీ మెజార్టీ గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి,సోషల్ మీడియా కన్వీనర్ ప్రవీణ్ రెడ్డి, చిలువేరు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి విఎస్‌కే హ్యాట్రిక్ గెలుపు కోసం సర్పంచుల ఫోరం ఇంటింటా ప్రచారం



**కరీంనగర్/సైదాపూర్,నవంబర్13(అక్షరం న్యూస్):**మండలంలోని వెన్నేపల్లి గ్రామంలో బిఅర్ యస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే వొడితలసతీష్ కుమార్ (విఎస్ కే)హ్యాట్రిక్ గెలుపు కోసం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ,కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇక్కడ ఉప సర్పంచ్ కొత్త మధుసూదన్ రెడ్డి,మాజీ సర్పంచ్,ఫ్యాక్స్ డైరెక్టర్ రవి,వార్డ్ సభ్యుడు శేఖర్,నాయకులు రవి,బిక్షపతి,సూర్య ప్రకాష్ రెడ్డి,రాజు,శ్రీకాంత్,రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్.లో చేరిన టిడిపి నాయకులు



**హనుమకొండ /పరకాల/ నవంబర్13, అక్షరం న్యూస్:** తెలంగాణ ఆత్మగౌరవానికి అసలైన ప్రతీక బిఆర్ఎస్సేనని తెలంగాణ ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల నియోజకవర్గానికి చెందిన టీడీపీ క్యాడర్ మొత్తం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో హనుమకొండలోని వారి నివాసంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో టీడీపీ క్యాడర్ పూర్తిగా ఖాళీ అయిందన్నారు. ఇటీవల టీడీపీ నుంచి పరకాలలో తిరిగిన వ్యక్తి టీడీపీ క్యాడర్ ను మోసం చేసి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకుల మోచేతినీళ్ళు తాగుతున్నారని మండిపడ్డారు. పార్టీని నమ్మి వచ్చిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. పార్టీ కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. గెలుపు కోసం కాకుండా మెజార్టీ కోసం గ్రామా గ్రామానా పార్టీ ప్రవేశపెట్టే మ్యానిఫెస్టోను వివరించాలన్నారు. కాంగ్రెస్,బిజెపి నాయకుల మాటలను తిప్పికొట్టాలన్నారు. ఇతర పార్టీ నాయకులు గ్రామాలల్లో చేస్తున్న తప్పుడు ప్రచారాలను తగిన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శిగా గుండ్లపల్లి సర్పంచ్ రవిందర్ రెడ్డి నియామకం

**కరీంనగర్/సైదాపూర్,నవంబర్13 (అక్షరం న్యూస్):** భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శిగా మండలంలోని గుండ్లపల్లి గ్రామ సర్పంచ్ వీరమల్ల రవీందర్ రెడ్డిని నియమిస్తూ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కి,జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో హుస్నాబాద్ పార్టీ అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ గెలుపు కోసం,పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రవిందర్ రెడ్డి తెలిపారు.




BHARATIYA JANATA PARTY
KARIMNAGAR DISTRICT (T.S.)
ORGANIZATIONAL APPOINTMENTS

## హైదరాబాద్‌లో ఉండే వ్యక్తి లోకల్ ఎలా అవుతాడు

- ఇందిరమ్మ రాజ్యం వస్తేనే మన బతుకులకు వెలుగులు..
- ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి





**ఖమ్మం/తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్):** ఖమ్మం రూరల్ : హైదరాబాద్ లో స్థిరపడి రాజకీయ లబ్దికోసం తిరిగి వస్తే ఆ వ్యక్తి లోకల్ ఎలా అవుతాడని... ఇప్పుడు మళ్లీ ఓడిపోతే హైదరాబాద్ కు తిరిగి వెళ్లి పోతాడని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కందాలను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం రూరల్ మండలంలోని రాజీవ్ స్వగృహాకాలనీలో సోమవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంతోనే అందరి బతుకులకు వెలుగులు వస్తాయన్నారు. ఈసారి అధికారంలోకి వచ్చేది పక్కా కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. ఈ విషయాన్ని ఎవరిని అడిగినా చెబుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీ వచ్చేలా తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# కొణిజర్ల బీఆర్ఎస్ నుంచి 300 కుటుంబాలు కాంగ్రెస్ లోకి..

- పొంగులేటి సమక్షంలో చేరిక..

**ఖమ్మం /తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్): ఖమ్మం :** వైరా నియోజకవర్గం కొణిజర్ల మండలంలోని అమ్మపాలెం, రాజ్యతండా గ్రామాలకు చెందిన సుమారు 300 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. వైరా నియోజకవర్గ ఆత్మకమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మా రోశయ్య, దూదేకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గాలిబ్ పాషా, రాజ్యతండా అయ్యప్ప ట్రస్ట్ చైర్మన్ సిద్ధు నాయక్, తేజావత్ కోటి, కోసూరి నాగ సైదులు ఆధ్వర్యంలో ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఈ చేరికలు జరిగాయి. కండువా కప్పి పార్టీలోకి పొంగులేటి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారందరికీ సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని ఈ సందర్భంగా పొంగులేటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద మునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీను, కొనకంచి మోషే, డాక్టర్ సలీం తదితరులు పాల్గొన్నారు.



# చెక్ పోస్టుల్లో తనిఖీలు ముమ్మరం చేయాలి..

- **పుట్టకోట క్రాస్ రోడ్డు వద్ద చెక్పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన.. జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్.**

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్):** చెక్ పోస్టుల్లో తనిఖీలు ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టర్ పుట్టకోట క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేశారు. వాహనాల తనిఖీని, తనిఖీల రిజిస్టర్ ను పరిశీలించారు. ప్రభుత్వ, పోలీస్ వాహనాలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అంబులెన్స్ ల తనిఖీలు ఖచ్చితంగా చేయాలన్నారు. ఎస్ఎస్టి టీముల తనిఖీల వివరాలు అడిగి తెలుసుకున్నారు.







# లెజెండరీ లీడర్ తుమ్మల...దిరిశాల

- **సకలజనుల సంరక్షకుడు తుమ్మల..**
- **నీవే రావాలి.. నీవే కావాలి.. అంటున్న జనం..**

**ఖమ్మం/తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్):** తల్లాడ: నేటి రాజకీయ వ్యవస్థలో మచ్చుకైనా మచ్చలేని ది లెజెండరీ లీడర్ అంటే తుమ్మల నాగేశ్వరావు అని తల్లాడ మండలం కలకుడిమా గ్రామ సొసైటీ చైర్మన్ దిరిశాలనరసింహారావు అన్నారు.ఆదివారం ఖమ్మం లోని తన స్వగ్రామంలో జ్యోతి దినపత్రిక తో మాట్లాడుతూ నందమూరి తారకరామారావు హయం నుండి కల్వకుంట్ల చంద్రశేఖరావు జమాన దాకా తాను నమ్మిన సిద్ధాంతం, ఇచ్చిన మాట కోసం నిజాయితీయే ప్రాణంగా, నిబద్ధతే ఆయుధంగా, రాజకీయం చేస్తున్న అభినవ సిద్ధాంతకర్త తుమ్మల అని అన్నారు. అభివృద్ధి నీ అడ్రస్ ఎక్కడ అంటే ఆయన గుండెను చూపెడుతుందని,అవినీతి నీ పయనం ఏటూ అని అడిగితే ఆయన లేని,రాని చోటు ఏదైనా ఉంటే చెప్పమంటుందని, స్వార్థం ఆయన గడప తొక్కాలంటే భయపడుతుందని, అక్రమాలు ఆయన పేరు వింటేనే ఆమడ దూరం నుంచే పరిగెత్తుతాయి అని అన్నారు.ఆయన పాలనలో కమిషన్ల ఊసు ఉండదని,తను తప్పు చేయడు,తన చుట్టూ ఉండే వారికి ఆ అవకాశం కూడా కల్పించడన్నారు.నాలుగు దశాబ్దాల ఆయన రాజకీయ జీవితం ఒక తెరిచిన పుస్తకం లాంటిదని,జిల్లాలో తలపండిన కొంతమంది కమ్యూనిస్టు నేతలు సైతం ఆయన



సహనానికి సలాం చేస్తారన్నారు.రైతులకు ఆయన అంటే ప్రాణమని,పార్టీలక తీతంగా ప్రజలు మెచ్చిన ప్రజా నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది తుమ్మల మాత్రమేనని అన్నారు.ఆర్థిక సంబంధాలతో కూడిన నేటి రాజకీయ వ్యవస్థలో అభివృద్ధినే తన ఆయుధంగా చేసుకుని నాలుగు దశబ్దాల ఆయన రాజకీయ జీవితంలో అవినీతి మచ్చ అంటూ మచ్చుకైనా లేకుండా,తనకు రాజకీయ ప్రసాదాన్ని అందించిన పార్టీని ఒంటి చేత్తో మూడు దశాబ్దాల పాటు నడిపించిన రాజకీయ దురంధరుడు తుమ్మల నాగేశ్వరరావు అని,జనమే తన బలంగా,అభివృద్ధినే తనకు అలంకరణంగా చేసుకొని ముందుకు సాగుతూ కంటి చూపుతో రాష్ట్ర రాజకీయాలను శాసించిన నాయకుడు తుమ్మల నాగేశ్వరరావుఅని అన్నారు.దశాబ్దాల తరబడి కరువుతో అల్లాడుతు ఎటు చూసినా బీడు బారిన భూములు,ఎండిన చెరువులతో పట్టేడు అన్నం కాదు కదా కనీసం పశుగ్రాసం కూడా కరువైన రోజుల్లో ఎన్నో అవాంతరాలను సైతం ఎదుర్కొని బేతుపల్లి మిగులు జలాలను ఎన్టీఆర్ కెనాల్ ద్వారా సుమారు 56 చెరువులకు నీళ్లు అందించి అన్నదాతలకు ఆకలి తీర్చిన నేత తుమ్మలదేనని అన్నారు.మారుమూల గ్రామాలకు సైతం రోడ్లు నిర్మాణం చేసినవాడు,కరెంటు తెచ్చినవాడు,ప్రతి ఊర్లో బడి,పశువులకు దావకాన, రైతుల కోసం గోడౌన్లు కట్టించిన వాడు తుమ్మల నాగేశ్వరరావేనని అన్నారు.అభివృద్ధి విషయంలో తుమ్మల శిలాఫలకం లేని గ్రామం లేదని ఆయన అన్నారు.అభివృద్ధి అంటే తుమ్మల,తుమ్మల అంటే అభివృద్ధి అని అన్నారు. అటువంటి తుమ్మలపై నేడు కొంతమంది నాయకులు అవాక్కులు,చివాక్కులు పేలుతున్నారని, చెరిపితే చెరిగేది కాదు చరిత్ర అని, చరిత్ర తెలుసుకోవాలన్న,తుమ్మల చేసిన అభివృద్ధి తెలియాలి అన్న నీవు నడిచే రోడ్డునడగు, నీ పంట పొలంలో పారే నీళ్లనడుగు,నీ ఇంట్లో ప్రసరించే విద్యుత్తు వెలుగులను అడుగు, నీకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను అడుగు,నీకు విద్య నేర్పిన పంతులను అడుగు ఆయన చేసిన అభివృద్ధి ఏంటో తెలుస్తుందని దిరిశాల అన్నారు. పాలేరు ప్రజల మూడు దశాబ్దాల కలైన భక్త రామదాసుని 9 నెలల్లో పూర్తిచేసి,రైతుల పంట పొలాలకు నీరు అందించిన ఘనత తుమ్మలదని, తన చరిష్మాతోఅనేక జాతీయ రహదారులు నిర్మించి అప్పటివరకు సుమారు 15 లక్షలు రూపాయలు విలువ చేసే ఎకరం భూమి విలువ ఆయన రాకతో రెండు నుంచి మూడు ఇంతలు పెరిగేలా చేశాడన్నారు.కష్టం వచ్చినప్పుడు కంటికి కనిపించి కవర్లు అందించే నాయకుడు కాదు తుమ్మల,బావితరాల భవిష్యత్తుకు భరోసా కల్పించిన నేత



అతను..ఎవరెస్ట్ లాంటి మహోన్నత శిఖరం ముందు గాలివాటంగా వచ్చే గడ్డిపరకలు ఎదురు నిలబడి పరిహాసం చేసినట్టు,నేడు కొంతమంది లీడర్లు తుమ్మలను తక్కువ చేయాలనుకుంటే ప్రజలే వారిని కాలగర్భంలో కలిపేస్తారన్నారు.గెలిచినోడిదే చరిత్ర అని చెప్పుకుంటే చరిత్ర క్షమించదని,ప్రజలు మరవరని,పదవులు అనేవి ప్రజా సేవ కోసం తప్ప,ఆడంబరాల కోసం కాదని తన చేతల్లో చూపించిన నేత తుమ్మల అని ఆయన అన్నారు.ఖమ్మం నియోజకవర్గ ప్రజలందరూ హస్తం గుర్తుపై అమూల్యమైన ఓటు ముద్ర వేయడానికి సిద్ధంగా ఉన్నారని దిరిశాల అన్నారు.అందుకే ఖమ్మం జిల్లాలోని ప్రజలు ఆయన రాకను కోరుకుంటూ నీవే రావాలి.. నీవే మాకు కావాలి అని అంటున్నారన్నారు.దటీజ్ తుమ్మల అని దిరిశాల నరసింహారావు అన్నారు.